RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 308 పేజీలు - 08 మంగళవారం 30 సెప్టెంబర్ 2025

## నల్లగొండ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం




### ఆటో,కారు ఢీకొన్న ఘటనలో ముగ్గురు దుర్మరణం

**తొలి అక్షరం/నల్గొండ,సెప్టెంబర్29:** నల్గొండ జిల్లాలోని చింతపల్లి మండలం నసర్లపల్లి గేటు వద్ద సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రహదారిపై ఆటో, కారు ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులతోపాటు అదే రహదారిపై వెళ్లున్న వాహనదారులు వెంటనే స్పందించి.. పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని.. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని అత్యవసర చికిత్స కోసం దేవరకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అతడి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఇక మృతదేహాలను సైతం స్వాధీనం చేసుకుని.. పోస్ట్‌మార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దీంతో వీరంతా దేవరకొండ మండలం ముదిగొండ అవాసం మటిక తండా వాసులుగా పోలీసులు గుర్తించారు. మృతులు.. రాత్లావత్ భాస్కర్ (29), రాత్లావత్ వినోద్ (29), సఫవత్ రవి (29) గా గుర్తించినట్లు పోలీసుల తెలిపారు.

## సరస్వతీ అలంకారంలో కనకదుర్గమ్మ

### అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన చంద్రబాబు



**తొలి అక్షరం/విజయవాడ,సెప్టెంబర్ 29 :** ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగు తున్నాయి. అమ్మవారి జన్మనక్షత్రమైన మూలా నక్షత్రం కావడంతో శ్రీ సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రభుత్వం తరఫున సీఎం చంద్రబాబు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. దుర్గమ్మ వారి దర్శనానికి సాధారణ భక్తులకు ప్రాధాన్యం ఇస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. భక్తుల కోసం నిర్మిస్తున్న అన్న ప్రసాద భవనం మరో ఆరు నెలలో మిగతా2లో...

## ఢిల్లీ బిజెపికి కొత్త కార్యాలయం

### - ప్రారంభించిన ప్రధాని మోడీ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29 :** బీజేపీ ఢిల్లీ శ్రేణుల్లో సంబరాలు నెలకొన్నాయి. దీన్ దయాళ్ మార్గ్‌లో కొత్తగా నిర్మించిన ఢిల్లీ బీజేపీ కార్యాలయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారంనాడు ప్రారంభించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా, ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ్, పలువురు కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, కౌన్సిలర్లు, పార్టీ మిగతా2లో...






## మోగిన స్థానిక ఎన్నికల నగారా

- బిసి రిజర్వేషన్ల జీవో విడుదలతో లైన్ క్లియర్
- మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహణ
- తొలుత ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలు
- తరవాత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక
- వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కుముదిని

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 29 :** తెలంగాణలో స్థానిక ఎన్నికలకు నగారా మోగింది. బిసి రిజర్వేషన్లపై భారీ కసరత్తు జరిగినా చివరకు 42 శాతం బిసి రిజర్వేషన్లకు జివో విడుదల కావడంతో స్థానిక ఎన్నికలకు అడుగులు పడ్డాయి. ఈ క్రమంలో రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం షెడ్యూల్ ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల్లో 565 మండలాల్లో 5,749 ఎంపీటీసీ, 656 జడ్పీటీసీ స్థానాలకు, 12,733 గ్రామపంచాయతీలు, 1లక్షా 12వేల288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర మిగతా2లో...

## పైరసీతో నిర్మాతలకు కోట్లల్లో నష్టాలు

### మొదటిసారిగా పైరసీ గ్యాంగ్‌ను పట్టుకున్నాం : సీపీ ఆనంద్



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 29 :** సినిమాల పైరసీ వల్ల నిర్మాతల కష్టం వృథా అవుతోందని.. ఈ పరిశ్రమ బాగా ప్రభావానికి గురవుతోందని హైదరాబాద్ సీపీసీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. పైరసీపై తెలుగు ఫిలిం చాంబర్ మిగతా2లో...

## స్థానికంలో కాషాయ జెండా ఎగురవేస్తాం : రాంచందర్‌రావు




## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు

- ఆరు గ్యారెంటీలతో మోసం చేసిన రేవంత్ సర్కార్
- కాంగ్రెస్ మోసాన్ని గ్రహించిన రాష్ట్ర ప్రజలు
- ఏ ఎన్నికులు వచ్చినా గెలిచి తీరుతాం : కేటీఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 29 :** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పరాభవం తప్పదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు ప్రదీప్ చౌదరితోపాటు పలువురు వివిధ మిగతా2లో...



## గిన్నిస్ రికార్డు సాధించిన తెలంగాణ బతుకమ్మ

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 29 :** హైదరాబాద్ సరూర్‌నగర్ మైదానంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించింది. అతిపెద్ద జానపద నృత్యంగా, అతిపెద్ద బతుకమ్మగా రికార్డు మిగతా2లో...

## నగరంలో పేదలకు రూ.5కే అల్పాహారం

### రెండుచోట్ల ప్రారంభించిన మంత్రి పొన్నం



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 29 :** హైదరాబాద్‌లోని పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో ప్రభుత్వం 'ఇందిరా క్యాంటీన్' పథకాన్ని రేవంత్ సర్కార్ ప్రారంభించింది. ఈ పథకం ద్వారా కేవలం ఐదు రూపాయలకే అల్పాహారం, ఐదు రూపాయలకే మధ్యాహ్న భోజనం అందించనున్నారు. మోతీనగర్, మింట్ కాంపౌండ్ ప్రాంతాల్లో ఈ క్యాంటీన్లను జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ మిగతా2లో...



## తన స్టాప్ వచ్చేసింది.. ప్రయాణం కొనసాగుతుంది

### - చివరి రోజు బస్‌లో ప్రయాణం... సజ్జనార్ ఆసక్తికర ట్వీట్

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 29 :** తెలంగాణ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ పదవి నుంచి హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్‌గా బదిలీ కావడంపై వీసీ సజ్జనార్ భావోద్వేగానికి లోనవుతూ తన 'ఎక్స్' ఖాతాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. తన స్టాప్ వచ్చేసిందని.. బస్సు దిగి కొత్త మార్గం వైపు అడుగులేసే సమయం వచ్చిందని ఆయన పోస్ట్ చేశారు. ప్రయాణాలు ముగుస్తుంటాయని, మిగతా2లో...



## నిండుకుండల్లా తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులు

### శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి భారీగా వరద ప్రవాహం

**తొలి అక్షరం/నిజామాబాద్, సెప్టెంబర్ 29 :** తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులైన సింగూరు, శ్రీరాంసాగర్, నిజాంసాగర్, నాగార్జునసాగర్‌లకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న ప్రవాహంతో జలాశయాలు నిండుకుండలా మారాయి. అధికారులు అప్రమత్తమై ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేసి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలోని సింగూరు ప్రాజెక్టులోకి వరద ప్రవాహం కొనసాగుతోంది. అధికారులు ప్రాజెక్టు 10 గేట్లను మిగతా2లో...

## గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ విధ్వంసం

- సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం ముందంజ
- ప్రభుత్వంపై బిఆర్ఎస్ బురద జల్లుతూ విమర్శలు
- మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



# ఢిల్లీ బిజెపికి కొత్త కార్యాలయం

(మొదటి పేజీ తరువాయి)

కార్యకర్తలు ఈ కార్యక్రమలో పాల్గొన్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యాలయానికి సమీపంలోనే ఈ కొత్త కార్యాలయం ఏర్పాటు కాగా, ప్రస్తుతం పండిట్ పంత్ మార్గ్ నుంచి పని చేస్తున్న ఢిల్లీ బేజీపీ కార్యాలయం ఇక నుంచి దీన్ దయాల్ ఉపాధ్యాయ్ మార్గ్ నుంచి పనిచేయనుంది. ఇప్పటి వరకూ అ÷-దదెకుండటం, తాత్కాలిక కార్యాలయాల్లో పని చేసిన బీజేపీ కార్యాలయానికి ఇప్పుడు సొంత కార్యాలయం రావడం, అదికూడా నవరాత్రి రోజుల్లో ప్రారంభం కావడం పార్టీ శ్రేణుల్లో సంబరాలు నింపింది. బీజేపీ కొత్త కార్యాలయాన్ని 825 చదరుపు మీటర్ల ప్లాట్‌లో 5 అంతస్తులతో నిర్మించారు. వాహనాల పార్కింగ్ కోసం రెండు బేసమెంట్ లెవెల్స్ ఉన్నాయి. ఎకో-ఫ్రెండీ, అధునాతన సౌకర్యాలతో కార్యాలయాన్ని డిజైన్ చేశారు. గ్రౌండ్ ఎలోర్‌లో కాన్ఫరెన్స్ రూమ్, రెసెప్షన్ ఏరియా, కాంటిన్, 300 సీట్ల సామర్థ్యం కలిగిన ఆడిటోరియం ఏర్పాటు చేసారు. రెండో అంతస్తులో పార్టీ సెల్స్, సిబ్బందికి వసతి కల్పించారు. మూడో ఎలోర్ పార్టీ ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, సెక్రటరీలకు కేటాయించారు. టాప్ ఫ్లోర్‌ను ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్)కు రిజర్వ్ చేశారు. ఢిల్లీ ఎంపీలు, రాష్ట్ర స్థాయి ఇన్‌చార్జి నేతలకు రూములు కేటాయించారు. రూ.2.23 కోట్ల వ్యయంతో కొత్త కార్యాలయ నిర్మాణం జరిగింది.

# సరస్వతీ అలంకారంలో కనకదుర్గమ్మ

(మొదటి పేజీ తరువాయి)

పూర్తవుతుందని చెప్పారు. సోమవారం ఇంద్రకీలాద్రిపై శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి దేవాలయంలో కొలువు తీరిన శ్రీదుర్గమ్మ వారికి సీఎం చంద్రబాబు నాయుడు దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు.అనంతరం దేవాలయం బయట సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. రూ.25 కోట్లతో 1500 మంది భక్తులు భోజనం చేసే విధంగా అన్న ప్రసాద భవనం నిర్మిస్తున్నామన్నారు. రూ. 27 కోట్లతో 3 నెలల్లో ప్రసాదం తయారీ కేంద్ర పనులు పూర్తవుతాయని పేర్కొన్నారు. అలాగే రూ.5.5 కోట్లతో ప్రధాన ఆలయం వద్ద పూజా మండపానికి సంబంధించిన నిర్మాణ పనులు చేపట్టామని చంద్రబాబు నాయుడు వివరించారు. సతీసమేతంగా ఆలయానికి చేరుకున్న ముఖ్యమంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. చినరాజగోపురం వద్ద స్థానాచార్యులు శివ ప్రసాద్‌శర్మ సీఎంకు పరివేష్టం కట్టారు.

# గిన్నిస్ రికార్డు సాధించిన తెలంగాణ బతుకమ్మ

(మొదటి పేజీ తరువాయి)

సృష్టించింది. గిన్నిస్ రికార్డు సాధనే లక్ష్యంగా సరూర్‌నగర్ స్టేడియంలో సోమవారం బతుకమ్మ కార్యక్రమం నిర్వహించారు. 63 అడుగుల ఎత్తయిన భారీ బతుకమ్మ ఏర్పాటు చేశారు. ఒకేసారి 1354 మంది మహిళలతో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు హాజరయ్యారు. భారీ బతుకమ్మ చుట్టూ మహిళలు లయబద్ధంగా ఆడారు. మంత్రి సీతక్క బతుకమ్మపాట పాడి అలరించారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు

(మొదటి పేజీ తరువాయి)

పార్టీల నాయకులు ఎమ్మెల్సీ ఎల్.రమణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కేటీఆర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న వాతావరణం చూస్తే.. గల్లీ ఎన్నికైనా, ఢిల్లీ ఎన్నికైనా బీఆర్ఎస్‌కు అనుకూలమే అన్న పరిస్థితి కనిపిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ప్రజలకు తామిచ్చిన ఎన్నికల హామీలను మర్చిపోయారని కాంగ్రెస్ పార్టీ ఆడుకుంటుందని మండిపడ్డారు. ఆరు 'గ్యారెంటీల' పేరుతో కాంగ్రెస్ చేసిన గారడీని ప్రజలు ఇంకా మర్చిపోలేదని స్పష్టంచేశారు. సమాజంలోని రైతులు, మహిళలు, ఆటో డ్రైవర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, యువత, విద్యార్థులు, వివిధ సామాజిక వర్గాల వారు అందరికీ హామీలు ఇచ్చి, కాంగ్రెస్ ఘోరంగా మోసం చేసింది' అని కేటీఆర్ ఆరోపించారు. 'కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గ్యారెంటీ కార్డులతో చేసిన గారడీలను గుర్తుచేసేందుకు మేం 'బాకీ కార్డులను' తీసుకువచ్చామని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికి తీసుకుపోతే, అదే కాంగ్రెస్ పాలిట బ్రహ్మాస్త్రం అవుతుందన్నారు. హైదరాబాద్ నగరంలో ఒక్కటంటే ఒక్క ఫ్లైఓవర్ కూడా కట్టలేదని పేర్కొన్నారు. గత 22 నెలలుగా హైదరాబాద్ నగరంలో ఉన్న రోడ్లను కూడా ప్రభుత్వం నిర్వహించ లేకపోతున్నది' అని మండిపడ్డారు. హైదరాబాద్ నగరానికి మన హయాంలో చేసిన అభివృద్ధిని చూసి, మరోసారి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మనకు ఓటువేసి గెలిపిస్తారన్న నమ్మకం ఉన్నది. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ సునామీలా విస్తరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన అభయహస్తం భస్మాసుర హస్తమని తేలిపోయిందని తెలిపారు. ఆ మేరకు ప్రజల నుంచి స్పందన వస్తుంది. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్‌ను తిరిగి అధికారంలోకి తెచ్చుకోవాలన్న స్పష్టమైన ఆలోచన ప్రజల్లో కనిపిస్తున్నది. ఇది రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ప్రజల్లో ఉన్నది. కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టి, తిరిగి ప్రజల సంక్షేమ, అభివృద్ధి పాలన కోసం కేసీఆర్ సారథ్యంలో ప్రభుత్వం రావాలన్న ఆకాంక్ష బలంగా ఉన్నదని స్పష్టమవుతోంది' అని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత ఎరువుల కోసం లైన్లలో నిలబడి కొట్లాడే పరిస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులు గ్రామాల్లో ఆగ్రహావేశాలతో ఉన్నారు. మహిళలకు ఇస్తామని చెప్పిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ చేసిన మోసంపై ఆగ్రహం వ్యక్తమవుతుందని వివరించారు. నాలుగు వేల రూపాయల పెన్షన్ ఇస్తామని చెప్పి వృద్ధులను మోసం చేసిందన్నారు. యువతకు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యార్థులు, విద్యార్థినులకు స్కూటీలు అని చెప్పి మాటతప్పారా లేదా అని ప్రశ్నించారు?. తెలంగాణలో పరిస్థితులు ఇంత దారుణంగా ఉంటే.. రేవంత్‌రెడ్డి మాత్రం రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయించిన నీరో చక్రవర్తిలా వ్యవహరిస్తున్నడు' అని విమర్శించారు.

# స్థానికంలో కాషాయ జెండా ఎగురవేస్తాం : రాంచందర్‌రావు

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్29:** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెబుతారని బీజేపీ రాష్ట్ర చీఫ్ రాంచందర్‌రావు అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆలస్యమైనా తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తుందని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు రాష్ట్రపతి, గవర్నర్‌ల పేరిట కాలయాపన చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. రెండేళ్లకే కాంగ్రెస్ మీద ప్రజలకు విరక్తి కలిగిందని విమర్శించారు. పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వం మీద ప్రజలు విసిగిపోయారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురువేస్తామని ధీమా వ్యక్తం చేశారు రాంచందర్ రావు తమ గెలుపునకు స్థానిక సంస్థల ఎన్నికలే నిదర్శనం కాబోతున్నాయని ఉద్ఘాటించారు. తమకు ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ఎనిమిది మంది ఎంపీలు, ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నారని గుర్తుచేశారు. తాను స్వయంగా ఇప్పటివరకు 23 జిల్లాల్లో యాత్రలు చేశానని తెలిపారు. ఇంకో నాలుగు జిల్లాల్లో యాత్ర చేయాల్సి ఉందని వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను తామే గెలువబోతున్నామని రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు.

# ప్రజలకు కేసీఆర్ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్29:** సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ప్రత్యేక ఆడబిడ్డలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ పూల పండుగను మహిళలు ఆనందోత్సాహాల నడుమ జరుపుకొని, చివరి రోజు సద్దుల బతుకమ్మతో ముగిసే బతుకమ్మ సాంస్కృతిక సంప్రదాయం తెలంగాణకు ప్రత్యేకమని చెప్పారు. కష్టాలన్నీ తొలగి, ప్రతి ఇల్లూ సుఖసంతోషాలతో నిండేలా, ప్రకృతిమాత బతుకమ్మ దీవెనలు అందించాలని కేసీఆర్ ప్రార్థించారు.

# మోగిన స్థానిక ఎన్నికల నగారా

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల కమిషనర్‌రాణి కుముదిని ప్రకటించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని వివరాలు వెల్లడించారు. మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని వివరించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలకు అక్టోబర్ 23న తొలివిడత, 27న రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని అన్నారు. గ్రామ పంచాయతీలకు తొలి విడత అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తామని వివరించారు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదేరోజు గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఎస్ఈసీ తెలిపారు. రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. 12,733 గ్రామపంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాణికుముదిని వివరించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది ఎన్నికల కమిషన్. ఇందుకు సంబంధించి అన్ని రాజకీయ పార్టీలతో చర్చలు జరిపామన్నారు ఎన్నికల అధికారులు. ఇక ఎన్నికల్లో భాగంగా 565 మండలాల్లో ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికలు మొత్తం మూడు దశల్లో జరగనున్నాయి. ఇందులో భాగంగా అక్టోబర్ 23న ఎంపీటీసీ, జడ్పీటీసీమొదటి విడత ఎన్నికలు జగనున్నాయి. ఇక అక్టోబర్ 27న ఎంపీటీసీ, జడ్పీటీసీ రెండో దశ ఎన్నికలు జరగనుండగా.. అక్టోబర్ 31న మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 4న రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జగనున్నాయి. ఇక చివరగా నవంబర్ 8న మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికలు ముగిసిన తర్వాత నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కౌంటింగ్ జరగనుంది. మొత్తంగా రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. దీనితో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. అయితే రాష్ట్రమంతటా ఎన్నికల సందడి మొదలవగా కొన్ని గ్రామ పంచాయతీలు, ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించబోవడం లేదని ఎస్ఈసీ ప్రకటించింది. కరీంనగర్, ములుగు జిల్లాల్లో 14 ఎంపీటీసీ, 27 గ్రామ పంచాయతీలకు 246 గ్రామ వార్డులు ఎన్నికలకు దూరంగా ఉండనున్నాయని స్పష్టం చేశారు. కోర్టు కేసుల కారణంగా ఇక్కడ ఎన్నికల నిర్వహణ సాధ్యం కావడం లేదని, హైకోర్టు ఆదేశాల మేరకు ఈ స్థానాల్లో ఎన్నికలు జరగబోవని తెలిపారు. ములుగు జిల్లాలోని 25 గ్రామ పంచాయతీలు, కరీంనగర్ జిల్లాలోని 2 పంచాయతీలకు ఎన్నికలు లేవని స్పష్టం చేశారు. **ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు- తొలివిడత...** నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 9, స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 11, పరిశీలన: అక్టోబర్ 12, నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 15, ఎన్నికల తేదీ- అక్టోబర్ 23, ఓట్ల లెక్కింపు- నవంబర్ 11, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు- రెండో విడత, నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 13, స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 15, పరిశీలన: అక్టోబర్ 16, నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 19, ఎన్నికల తేదీ- అక్టోబర్ 27, ఓట్ల లెక్కింపు- నవంబర్ 11, గ్రామ పంచాయతీ ఎన్నికలు- తొలి విడత, నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 17, స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 19, పరిశీలన: అక్టోబర్ 20, నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 23, ఎన్నికల తేదీ, ఫలితాలు- అక్టోబర్ 31, గ్రామ పంచాయతీ ఎన్నికలు-రెండో విడత, నామినేషన్ల స్వీకరణ- అక్టోబర్ 21, చివరి తేదీ: అక్టోబర్ 23, పరిశీలన: అక్టోబర్ 24, నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 27, ఎన్నికల తేదీ, ఫలితాలు- నవంబర్ 4, గ్రామ పంచాయతీ ఎన్నికలు-మూడో విడత, నామినేషన్ల స్వీకరణ- అక్టోబర్ 25, చివరి తేదీ: అక్టోబర్ 27, పరిశీలన: అక్టోబర్ 28, నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 31, ఎన్నికల తేదీ, ఫలితాలు- నవంబర్ 8

## నిండుకుండల్లా తెలంగాణలోని
# ప్రధాన ప్రాజెక్టులు

(మొదటి పేజీ తరువాయి)

ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 158 టీఎంసీల నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 94,383 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా, 96,003 క్యూసెక్కులను బయటకు పంపుతున్నారు. 29.917 టీఎంసీల పూర్తి సామర్థ్యం గల ప్రాజెక్టులో ప్రస్తుతం 18.237 టీఎంసీల నీరు ఉంది. ఇక నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి కూడా భారీగా వరద ప్రవాహం కొనసాగుతోంది. 39 గేట్లను ఎత్తివేసి 4,10,000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులోకి 3,40,000 క్యూసెక్కుల నీరు వస్తోంది. 1091 అడుగుల పూర్తి స్థాయి నీటి మట్టానికి, ప్రస్తుతం 1083.30 అడుగుల వద్ద ఉంది. 80.5 టీఎంసీల పూర్తి సామర్థ్యానికి, ప్రస్తుతం 54.623 టీఎంసీల నీటి నిల్వ ఉంది. కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 1,50,244 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది. అధికారులు 21 గేట్లను ఎత్తివేసి 1,51,144 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405.00 అడుగులు కాగా, ప్రస్తుతం 1401.22 అడుగుల వద్ద ఉంది. అలాగే, 17.802 టీఎంసీల పూర్తి సామర్థ్యానికి ప్రస్తుతం 12.736 టీఎంసీల నీటి నిల్వ ఉంది. నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్ ప్రాజెక్టులోకి రికార్డు స్థాయిలో ఇన్ ఎ÷-లో కొనసాగుతోంది. ప్రాజెక్టులోని 26 గేట్లను ఎత్తివేసి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 5,86,379 క్యూసెక్కుల నీరు వస్తుండగా అంతే మొత్తాన్ని బయటకు పంపుతున్నారు. ప్రాజెక్టు నీటిమట్టం 585.50 అడుగులకు చేరింది. భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం 44.3 అడుగులకు చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది.

# గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ విధ్వంసం

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్29:** బీఆర్ఎస్ పార్టీ తమపై బురద చల్లే ప్రయత్నం చేస్తోందని, కానీ రానున్న స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేము చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల హృదయాలకు తెలుసునని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పెద్దలు 10 సంవత్సరాల్లో రాష్ట్రంలో ఆర్థిక, పాలన వ్యవస్థలను విధ్వంసం చేస్తే ప్రణాళికా ప్రకారం వాటిని సరి చేసుకుంటూ ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. రాష్ట్రంలోని రైతులు, మహిళలు, యువత కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వారి హృదయాలకు, మనసులకు బాగా తెలుసు అని ఆయన అన్నారు. సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఇందిరమ్మ ప్రభుత్వం బీసీల దశాబ్దాల కోరికను నెరవేర్చిందని ఆయన అన్నారు. ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి సర్వే నిర్వహించి బీసీలకు 42? రిజర్వేషన్ కల్పించామన్నారు. ప్రజల కోసం నిలబడిన కాంగ్రెస్ పార్టీని కనిపించకుండా చేయాలని బీఆర్ఎస్ నాయకులు మాపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, కుట్రపూరితంగా కోర్టులకు పంపిస్తున్నారని అన్నారు. అలాగే ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడు ఎకరాల భూమి హామీలు ఇచ్చి బీఆర్ఎస్ పెద్దలు అమలు చేయలేదు అన్నారు. లక్ష రూపాయల రైతు రుణమాఫీని 10 సంవత్సరాల్లో కూడా పూర్తిగా చేయలేకపోయారని డిప్యూటీ సీఎం విమర్శించారు. లక్ష కోట్లు పెట్టి కట్టిన కాలేశ్వరం కుంగిపోయిందన్నారు. అయితే కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిందన్నారు. యువతకు గ్రూప్ 1, గ్రూప్ 2 తో పాటు ఇప్పటికే 60,000 ఉద్యోగాలు, 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా, 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్తు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, సన్న ధాన్యం సాగు చేసే రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్, 5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం ఇందుకుగాను 22,500 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.

# పైరసీతో నిర్మాతలకు కోట్లల్లో నష్టాలు

(మొదటి పేజీ తరువాయి)

ఆఫ్ కామర్స్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని పేర్కొన్నారు. నాలుగు నెలలు కష్టపడి దర్యాప్తు చేశామని గుర్తుచేశారు. దేశంలో మొదటి సారి పైరసీ చేస్తున్న ఓ గ్యాంగ్‌ను పట్టుకున్నామని వెల్లడించారు. 2023లో భారత దేశంలోని చిత్ర పరిశ్రమ రూ. 22,400 కోట్లు పైరసీతో నష్టపోయిందని చెప్పుకొచ్చారు సీపీ సీవీ ఆనంద్. 2024లో తెలుగు చిత్ర పరిశ్రమ రూ. 3700 కోట్లు నష్టపోయిందని తెలిపారు. ఈ అంశాలన్నీ దృష్టిలో ఉంచుకుని సమగ్ర దర్యాప్తు చేశామని పేర్కొన్నారు. పైరసీ మూవీస్ వల్ల ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు కూడా ప్రేక్షకులు అలవాటు పడుతున్నారని చెప్పుకొచ్చారు. ఓ వెబ్‌సైట్, టెలిగ్రామ్ ద్వారా పైరసీ మూవీలు స్ట్రీమింగ్ చేస్తున్నారని వివరించారు. సర్వర్స్ హ్యాకింగ్‌తో పాటు క్యామ్ కార్డర్ ద్వారా నిందితులు సినిమాలను పైరసీ చేస్తున్నారని తెలిపారు. బెట్టింగ్ గేమింగ్ యాప్స్ నిర్వాహకులు పైరసీ చేసేవారికి డబ్బులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు సీపీ సీవీ ఆనంద్. బెట్టింగ్ యాప్ నిర్వాహకులు పైరసీ మూవీల ద్వారా వారి యాప్‌లను ప్రచారం చేసుకుంటున్నారు. తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఫిర్యాదు అందుకున్న వెంటనే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం. తమిళ్ బ్లాస్టర్స్, ఫైవ్ మూవీ రూల్స్, తమిళ్ మూవీ వెబ్‌సైట్ లలో పైరసీ సినిమాలను అందుబాటులో ఉంచుతున్నారు. ఈ కేసులో హైదరాబాద్‌కు చెందిన జానా కిరణ్ కుమార్ అత్తాపూర్‌లోని మంత్ర మాల్ థియేటర్‌లో సినిమా కాపీ చేశాడు. ఫిర్యాదు అనంతరం 44 మంది అనుమానితులను విచారించిన తర్వాత అసలు నిందితుడు జానా కిరణ్ కుమార్‌గా తేలింది. చాలా సినిమాలని అత్తాపూర్‌లోని మంత్ర థియేటర్‌లో మొబైల్‌తో రికార్డ్ చేసి సిరిల్ అనే వ్యక్తికి అందచేశారు. నలబై మూవీలు థియేటర్‌లో కాపీ చేశాడు. ప్రతి సినిమాకు 300 నుంచి 400 డాలర్లను బిట్ కాయిన్స్ రూపంలో కిరణ్ కుమార్ తీసుకుంటున్నాడు. అనంతరం క్రిప్టో కరెన్సీ ట్రేడింగ్ ఫ్లాట్ ఫాంని ఉపయోగించి ఇండియన్ కరెన్సీలోకి మార్చుకుంటున్నారు. సినిమా పైరసీ చేయడానికి అనువైన సీటు చూసుకుని.. టికెట్ బుక్ చేసుకుని హై ఎండ్ కెమెరా ఉన్న ఫోన్‌తో రికార్డ్ చేస్తారు. స్క్రీన్ ఆఫ్ ఉన్నా కెమెరాల్లో వీడియో రికార్డ్ చేసే యాప్ ద్వారా అనుమానం రాకుండా ఇదంతా చేస్తున్నారు. అలాగే, బీహార్‌కు చెందిన అర్సలన్ అహ్మద్ కూడా హిందీ భోజ్‌పురి సినిమాలు రికార్డ్ చేసి సిరిల్‌కు పంపుతాడు' అని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

# నగరంలో పేదలకు రూ.5కే అల్పాహారం

(మొదటి పేజీ తరువాయి)

కమిషనర్ ఆర్.వి. కర్ణన్ కూడా పాల్గొన్నారు.ఈ పథకం కింద ఒక్కో అల్పాహారంపై జీహెచ్ఎంసీ రూ. 14, మధ్యాహ్న భోజనంపై రూ. 24.83 భరించనుంది. దీని వల్ల ఒక్కో వ్యక్తిపై నెలకు సుమారు రూ. 3,000 ఆర్థిక భారం తగ్గుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అల్పాహారం కోసం 'హరే రామ, హరే కృష్ణ' సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. సాధారణంగా రూ. 19 ఖర్చయ్యే టిఫిన్‌ను కేవలం రూ. 5కే, అలాగే రూ. 30 ఖర్చయ్యే భోజనాన్ని రూ. 5కే అందిస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. మొదటగా ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా.. గత 10 సంవత్సరాలుగా లేని రేషన్ కార్డులు తమ ప్రభుత్వం అందించిందని, అలాగే సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. అలాగే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500కే గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని పేర్కొన్నారు.

# తన స్టాప్ వచ్చిసింది..ప్రయాణం కొనసాగుతుంది

(మొదటి పేజీ తరువాయి)

ప్రయాణికులు దిగిపోతుంటారని.. కానీ రోడ్డు మాత్రం ఎప్పటికీ అలానే ముందుకు సాగుతుందని సజ్జనార్ ట్వీట్ చేశారు. బస్ పార్క్ చేసి.. సరికొత్త సవాల్ వైపు దూసుకెళ్లాల్సిన సమయం వచ్చిందని తెలిపారు. టీజీఎస్ఆర్టీసీకి లైఫ్ లైన్ అయిన ఆర్టీసీ డ్రైవర్లకు, కండక్టర్లకు సజ్జనార్ కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ సంస్థతో, ఉద్యోగులతో ప్రత్యేక అనుబంధం ఏర్పడిందని ఆర్టీసీ ఎండీ సజ్జనర్ అన్నారు. నాలుగేళ్ల పాటు ఎండీగా పని చేశానని.. ఈ సమయంలో ఆర్టీసీలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. ఆర్టీసీ ఎండీ నుంచి హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బదిలీ అవుతున్న క్రమంలో.. ఆర్టీసీ అధికారులు బాగ్ లింగంపల్లిలోని ఆర్టీసీ కళా భవన్‌లో వీడ్కోలు సభ నిర్వహించారు. ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేశానని సజ్జనర్ అన్నారు. ఉద్యోగులపై దాడులు జరిగినప్పుడు, కఠినంగా వ్యవహరించమని పేర్కొన్నారు. సినీ నటుడు అల్లు అర్జున్ నటించిన ఓ యాడ్‌లో ఆర్టీసీ సంస్థను ప్రతిష్టను దిగజారిన విషయంలో లీగల్ నోటీసులు పంపించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ నాలుగేళ్ళ సమయంలో ఆర్టీసీ సంస్థ అభివృద్ధిలో సహాయ సహకారాలు అందించిన ఉద్యోగులకు సజ్జనర్ ధన్యవాదాలు తెలిపారు.

# మెడికల్ సీటు సాధించిన విద్యార్థులకు సన్మానం

## ఆర్థికసాయం అందించిన తొర్రూర్ ఏఎంసి చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబపస్తం)సెప్టెంబర్ 29:** తొర్రూర్ మండలం చర్లపాలెం గ్రామానికి చెందిన అతియా తరన్నుమ్ నెట్ - యూజీ 2025లో 509 మార్కులు సాధించి వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో ప్రభుత్వ ఎంబిబిఎస్ సీటు సాధించింది. అలాగే ధర్మారపు లోకేష్ మంచిర్యాల గవర్నమెంట్ మెడికల్ కాలేజ్‌లో ఎంబిబిఎస్ ప్రభుత్వ సీటు దక్కించుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి వీరిని కలసి శాలువ కప్పి సన్మానించారు. అనంతరం అనుమాండ్ల మాధవరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎంబిబిఎస్ సీటు సాధించడం అంత తేలికకాదు. ఎన్నో కష్టాలు ఎదుర్కొని తల్లిదండ్రుల కలను నెరవేర్చిన ఈ విద్యార్థులు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తారు. వీరి విజయాన్ని చూసి మరెందరో విద్యార్థులు ఉన్నత చదువులు కొనసాగించి మన ఊరికి మంచి పేరు తీసుకొస్తారని ఆశిస్తున్నాను. ఏ పేద విద్యార్థి ఉన్నత విద్య కొనసాగించేందుకు అవకాశం వచ్చినా, మాధవరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ముందుండి సహాయం చేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, వివిధ కుల సంఘాల అధ్యక్షులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్పీగా ప్రజల మనసులు గెలుచుకోవాలి

## పుట్టిన గడ్డకి మంచి పేరు తీసుకురావాలి

## మహబూబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు



**తొలి అక్షరం/మరిపెడ సెప్టెంబర్ 29:** కొత్తగా డీ ఎస్పీకి ఎంపికైన జాటో విజయం ప్రజల మన్ననలు పొందాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ఆకాంక్షించారు. సోమవారం మండలంలోని బీచ్ రాజు పల్లి లో గ్రూప్ వన్ పరీక్షలో మరిపెడ మండలం ఆర్లగడ్డ తండాకి చెందిన జాటో విజయ్ డి ఎస్ పి గా సెలెక్ట్ అయ్యారు వారు గుడిపూడి నవీన్ రావు ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా గుడిపూడి నవీన్ రావ్ విజయ్ ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. డీఎస్పీ శిక్షణ అనంతరం ప్రజలకు రక్షణగా, న్యాయబద్ధంగా పనిచేయాలని పుట్టిన ఊరికి మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసీ గుడిపూడి మంజుల, జాటోత్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపూడి గ్రామంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

## హోరెత్తిన డీజే బతకమ్మ పాటలతో అంబరాన్నంటిన సంబరాలు



**తొలి అక్షరం/మరిపెడ సెప్టెంబర్ 29:** గుండెపూడి గ్రామంలో సద్దుల బతుకమ్మ సంబరాలు ప్రశాంతంగా జరిగాయి. అని గుండెపూడి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సురబోయిన ఉప్పలయ్య అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ సంబరాలు మహిళలు బతకమ్మ ఆటపాటలతో ఆనందోత్సవాల మధ్య గడిపారు. అన్నారు ఉదయాన్నే మహిళలు తలంట స్నానాలు ఆచరించి బతకమ్మ ను రంగురంగుల పూలతో పేర్చారు. తీరక్క పూలతో బతకమ్మను అత్యంత భక్తి భావంతో సుందరంగా పెద్దదిగా పేర్చేందుకు మహిళలు పోటీపడ్డారు అన్నారు. బతుకమ్మ మధ్యన పసుపుతో చేసిన గౌరమ్మను పెట్టి పూజలు నిర్వహించారు. అనంతరము సతుల నైవేద్యం మూడు రకాల వంటకాలతో నివేదనలు గావించి సాయంత్రం వేళలో ముఖ్య కూడళ్ల లోను బతుకమ్మలను బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో, ఏమేమి పువ్వప్పునే గౌరమ్మ ఏమేమి కాయత్తునే గౌరమ్మ అంటూ పాటలు పాడారు. బతుకమ్మల చుట్టూ వలయాకారంగా తిరగుతూ,లయబద్ధంగా చప్పట్ల బతకమ్మ పాటలతో మధురంగా పాడుతూ ఆకట్టుకున్నారు. అన్నారు దూరప్రాంతాల నుండి వచ్చిన పాత మిత్రులు స్నేహితులతో పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ గడిపారు. అనంతరము గంగమ్మ ఒడికి గౌరమ్మను సాగనంపారు చేసి పసుపు గౌరమ్మను ముత్తైదువలు రాసుకుని తరించారు. తమ వెంట తెచ్చుకున్న ప్రసాదములను ఒకరికొకరు ఇస్తినమ్మ వాయనం పుచ్చుకుంటి నమ్మా వాయనము అంటూ ఇచ్చి పుచ్చుకున్నారు. అన్నారు బతకమ్మ ఉత్సవాల సందర్భంగా గుండెపుడి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశాము బతుకమ్మ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా తగు జాగ్రత్తలు తీసుకున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట కళింగ రెడ్డి గుండాగానీ ఉప్పలయ్య రేఖ నరేష్ బోడపట్ల యకస్వామి బింగి లింగస్వామి బై రోజు నాగేంద్ర చారి ప్రజలు ఆడపడుచులు పాల్గొన్నారు



## పట్టణ మౌలిక సదుపాయాల కల్పనలో

# టియూఎఫ్ఐడీసీ కీలక పాత్ర

- టియూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి
- టియూఎఫ్ఐడీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నూతన కార్యాలయం ప్రారంభం







**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), సెప్టెంబర్ 29:** పట్టణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పనలో టియూఎఫ్ఐడీసీ కీలక పాత్ర పోషిస్తుందని టియూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని మాసబ్ ట్యాంక్‌లో గల సీడీఎంఏ (కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్) కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన టియూఎఫ్ఐడీసీ (తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అధికారిక కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై టియూఎఫ్ఐడీసీ ఎండీ టి.కె శ్రీదేవి,టియూఎఫ్ఐడీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్,అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పాల్గొన్ కుమార్,సూపరింటెండెంట్ ఇంజనీర్ విశ్వనాథ్ రాజు,ఓస్డీ కన్సల్టెంట్ రమణ మూర్తి,ఫైనాన్స్ మేనేజర్ సుబ్బారావు లతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ... నూతనంగా ప్రారంభించిన ఈ కార్యాలయం ద్వారా సంస్థ కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా, వేగవంతంగా జరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన ఉత్సాహంతో,ఆధునిక వసతులతో కూడిన ఈ కార్యాలయం నుంచి మన అధికారులు మరింత మెరుగైన సేవలు అందించి,పట్టణ ప్రగతికి దోహదపడతారని నేను నమ్ముతున్నాను అని చైర్మన్ అన్నారు. పట్టణాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు మరింత వేగంగా పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాలి అని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ నూతన కార్యాలయం ప్రారంభం టియూఎఫ్ఐడీసీ కార్యకలాపాలలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణ పట్టణ అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడంలో ఈ కార్యాలయం ఒక కేంద్ర బిందువుగా పనిచేస్తుందని వారు వెల్లడించారు. పలువురు సీనియర్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

## బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో...

## అంటూ మండల కేంద్రం మారుమోగింది



**తొలి అక్షరం/నరసింహుల పేట సెప్టెంబర్ 29:** ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలబతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో. బంగారు బతుకమ్మ ఉయ్యాలో... అంటూ మండల కేంద్రంతోపాటు డోర్నకల్ నియోజకవర్గంలోని అన్ని మండలాలలో మారుమోగింది. సోమవారంతెలంగాణ సంప్రదాయమైన బతుకమ్మ పండుగను (సద్దుల బతుకమ్మ) మహిళలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో అష్టమి కంటే ముందు రోజు సద్దుల బతుకమ్మను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఉదయం నుంచే మంగళ కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. రంగురంగుల పూలను తీసుకువచ్చి పెద్ద సైజుల్లో ఆకట్టుకునే విధంగా బతుకమ్మలను తయారు చేశారు. గునుగు, తంగేడి, బంతి, చామంతి పువ్వులతో బతుకమ్మలను నిర్వహించారు అధికారులు మహిళలు బతుకమ్మ ఆటలు ఆడేందుకు ఏర్పాట్లు చేశారు. సాయంత్రం ఇంటి ముందర బతుకమ్మలను పెట్టి మహిళలు బతుకమ్మ పాటలతో ఆటలు ఆడారు. అనంతరం మండల కేంద్రంలోని గంగయ్య కుంట చెరువు ప్రాంగణంలో బతుకమ్మలను ఉంచి ఏర్పాటు చేసిన డీజే సౌండ్ పాటలకు అనుగుణంగా మహిళలు ఆటలు ఆడారు. వేదపండితులతో బతుకమ్మలకు పూజలు నిర్వహించి, అనంతరం చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మహిళలు ఒకరినొకరు వాయినాలు ఇచ్చుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# కేపీ బాయ్ నువ్వు మరింత ఎదగాలి..

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ • జర్నలిస్టుల శ్రేయస్సు కోసం కృషి చేయాలని సూచన.. • జర్నలిస్టు కేపీనీ శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే..



**తొలి అక్షరం/షాద్ నగర్,సెప్టెంబర్ 29:** జర్నలిస్టుల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ జర్నలిస్టు కేపీని కోరారు. షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఎండి ఖాజాపాషా (కేపీ) తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ కు ఎన్నికైన నేపథ్యంలో సోమవారం స్థానిక ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో ఆయనను అభినందించి శాలువా కప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టు నాయకుడిగా ఇంతింతై ఎదుగుతూ, మరోవైపు సామాజిక సేవలో కూడా ఉత్సాహంగా ముందుకు సాగుతూ కెపి సర్వత్రా ప్రశంసలు పొందుతున్నారని అభినందించారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. జర్నలిస్టులకు నిరంతరం అండగా ఉండాలని అన్నారు. తాను కూడా జర్నలిస్టులకు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తానని ఈ సందర్భంగా వెల్లడించారు. గిరిజన ఆదివాసి కోఆర్డినేటర్ పి. రఘు, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగా నరసింహ యాదవ్, వెల్జర్ల సీనియర్ నాయకులు వాడియాల నరసింహారెడ్డి, పట్టణ సీనియర్ నాయకులు అగ్గనూరు బస్వం, మైనార్టీ నాయకులు జమ్రుద్ ఖాన్, దళిత సంఘం నాయకులు జంగారి రవి, యువ నాయకులు జెట్టా మహేందర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ నేతల పరామర్శ

**తొలి అక్షరం/గణపురం, సెప్టెంబర్ 29:** మండలంలోని సీతారాంపూర్ గ్రామంలో BRS పార్టీ సీనియర్ నాయకులు ఈర్ల సారయ్య భార్య ఈర్ల రాజమ్మ అనారోగ్యంతో మృతి చేందగా సోమవారం భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహ రావు, మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి వారి పార్థివా దేహానికి నివాళు లు నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట మాజీ సర్పంచ్ లు రామంచ భద్రయ్య, గంధం ఓదాకర్, గ్రామశాఖ అధ్యక్షుడు వైనాలా వెంకటేష్, నాయకులు శివరాత్రి గణేష్, భూపతి కృష్ణ, లక్ష్మీనారాయణ, బొబ్బాల సాంబయ్య, కుమ్మరి రవి, మీనుగు అశోక్ తదితరులు ఉన్నారు.

# 300 మందికి చీరలు పంపిణీ చేసిన కేర్ ఫౌండేషన్




**తొలి అక్షరం/మరిపెడ, సెప్టెంబర్ 29:** సద్దుల బతుకమ్మ పర్వదినాన కేర్ సీనా ఫౌండేషన్ చైర్మన్ సాయి కుమార్, డైరెక్టర్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో 3 లక్షల విలువైన 300 చీరలను సోమవారం గిరిజన మహిళలకు పంపిణీ చేశారు. ఉమ్మడి తానం చెర్ల పరిధిలోనే కోటియా, అజ్మీర, చౌల, వాల్య తండా ల గిరిజన మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా పర్వదినాన పేదలైన గిరిజనలు కొత్త చీరలు ధరించి బతకమ్మ వేడుకలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ తేజావత్ లింగా నాయక్, రాజారాం నాయక్, మల్సూర్, వీరన్న, పండు, రవీందర్, వెంకన్న, ఎన్ నరేష్, టి వెంకన్న, బాల, రాజేష్, మోహన్, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**తొలి అక్షరం/గణపురం:** సద్దుల బతుకమ్మ వేడుకలను సోమవారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ఆయా గ్రామాలో మహిళలు ఉత్సాహంగా బతుకమ్మ వేడుకల్లో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. బతుకమ్మ ఆడే ప్రదేశాలలో డీజే బాక్సులు పెట్టగా మహిళలు ఉత్సాహంగా బతుకమ్మ ఆటపాటలతో సంబరాలుతో జరుపుకున్నారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గణపురం ఎస్ఐ రేఖ అశోక్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# దుర్గ దేవుని దర్శించుకున్న ఏలే చంద్రశేఖర్..




**తొలి అక్షరం :యాదాద్రి వలిగొండ సెప్టెంబర్, 29:** వలిగొండలోని దుర్గాదేవిని దర్శించుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు, ఏలే చంద్రశేఖర్ ఆయన మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని భక్తులు దుర్గామాలలు వేసిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలను ఇంకా ముందు ముందు బాగా చేయాలని దుర్గామాత కమిటీ సభ్యులను అభినందించారు. మండల పార్టీ నాయకులు సుదర్శన్, బచ్చ శ్రీనివాస్, మై సోలా శివ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు





**తొలి అక్షరం/దంతాలపల్లి, సెప్టెంబర్29:** దంతాలపల్లి మండల కేంద్రంలో సద్దుల బతుకమ్మ వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ గారి సతీమణి డాక్టర్ ప్రమీల గారు ప్రత్యేక అతిథిగా హాజరై, స్థానిక ఆడపడుచులతో కలిసి సద్దుల బతుకమ్మను అందంగా పేర్చారు. డాక్టర్ ప్రమీల మాట్లాడుతూ, "తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మన సమాజంలో ఐక్యత, ఆనందాన్ని పెంపొందించే పండుగ" అని పేర్కొన్నారు. ప్రతి ఇంటా పూల సువాసనలతో ఈ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ వేడుకలో స్థానిక మహిళలు, ప్రజాప్రతి నిధులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని, బతుకమ్మపాటలతో కార్యక్రమాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు.

## ఆడపడుచులందరికి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు

### జాతీయ మానవ హక్కుల మండల కమిటీ చైర్మన్ నోముల రవిందర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం సోమవారం రోజున జాతీయ మానవ హక్కుల మండల కమిటీ చైర్మన్ నోముల రవిందర్ రెడ్డి మండలంలోని ఆడపడుచులందరికి సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. వారు బతుకమ్మ పండుగను తీరొక్క పూలతో తీర్చిదిద్ది ఆటపాటలు కోలాటాలు, అవధుల్లేని ఆడబిడ్డల ఆనందాలతో జరుపుకునే తెలంగాణ సాంస్కృతిక వారసత్వ వైభవం బతుకమ్మ పండుగ అని అన్నారు. తెలంగాణ ఆడపడుచులకు అతిపెద్దది పవిత్రమైనది ప్రకృతిలో లభించే పూలతోని బతుకమ్మలను పేర్చి ఒకచోటకు చేర్చి ఆడపడుచులు చప్పట్లు ఆటపాటలతో గొప్పగా ఆడుకునే పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు. మరో మారు శుభాకాంక్షలు తెలియజేశారు.

## దుర్గామాత వద్ద అన్నప్రసాద వితరణ చేసిన భేతి కృష్ణారెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సాయి గూడెం గ్రామంలో శ్రీ దుర్గా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత వద్ద సోమవారం రోజున గ్రామానికి చెందిన బేతి కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి,అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేయగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి,చింతకింది మల్లేష్, బీజని బాల్ రాజు,కొండ చంద్రారెడ్డి,చింతకాయల నాగేష్, కుండే మధు,దుర్గామాత యూత్ సభ్యులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్‌లో దుర్గమాతను దర్శించుకున్న మేడికో సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ కొప్పుల నర్సిరెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 29:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీలోని 12వ వార్డులో సోమవారం రోజున దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న కొప్పుల నర్సిరెడ్డి మేడికో సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్, బిజెపి జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి,స్థానిక సాయి నగర్ కాలనీవాసులు,దుర్గామాత భక్తులు పాల్గొన్నారు.

## తీరొక్క పూలు తెచ్చి బతుకమ్మలు పేర్చిన వాటితో బతుకమ్మ ఆటపాటలతో ఆడిన మహిళలు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీలో మహిళలు తీరొక్క పూలు తెచ్చి బతుకమ్మలు పేర్చినారు. బిఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలకు మరియు అన్ని గ్రామాల మహిళా సోదరీమణులకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఒకప్పుడు గ్రామాలకే పరిమితమైన బతుకమ్మ నేడు ఖండాంతరాలు దాటి పోయిందని అన్నారు.దాదాపు అన్ని దేశాలల్లో బతుకమ్మ ఫెస్టివల్ జరుపుకుంటున్నారు అంటే అది కేసీఆర్ వల్లనే బతుకమ్మకి ప్రత్యేక గుర్తింపు వచ్చిందని అన్నారు. పూలను పూజించే గొప్ప సంస్కృతి మనది అని అన్నారు. ఈ కార్యక్రమంలోయాస జానమ్మ, లోడి జ్యోతి,వరలక్ష్మి,పుష్పలత, ధనలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపురం గ్రామంలో పెద్ద బతుకమ్మ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 29:** తీరొక్క పూలతో తీర్చిదిద్ది ఆటపాటల కోలాటాలతో అవధులు లేని ఆడబిడ్డల ఆనందంతో జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ ప్రపంచంలోనే పువ్వులను పూజించే పండుగ మన తెలంగాణ సాంస్కృతిక ప్రత్యేక స్థానాన్ని తెచ్చిపెట్టి నటువంటి పండుగ తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో తెలంగాణ రాష్ట్ర సాధనకై రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా తెలంగాణకు విశ్వ ప్రఖ్యాతి తెచ్చిపెట్టిన పండుగ ఏ దేశమేగినా ఎందుకాలిడినా ఏ పీఠం ఎక్కిన ఎవరేమైనా పొగడరా నీ తల్లి గౌరమ్మను అనే నినాదంతో ప్రపంచ దేశంలో ఉన్న తెలంగాణ వారందరూ జరుపుకునే పండుగ కాబట్టి సద్దుల బతుకమ్మ రోజున మల్లాపురం గ్రామంలో 4 ఫీట్లు ఎత్తుతో బతుకమ్మను మహిళలు ఒగ్గు కవిత,దివ్య,శిరీష,కర్రెపుల్లోల విజయలు పేర్చినారు. వారిని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కర్రె చంద్రశేఖర్ అభినందించారు. మల్లాపురంలో మహిళలందరూ కర్రె ఐలమ్మ,బుచ్చమ్మ,లావణ్య, ఒగ్గు భాగ్యమ్మ,కర్రె భూషోల లావణ్య,కర్రె మణెమ్మ,గవ్వల లక్ష్మి,చిన్న పెద్ద బీద ధనిక అను విభేదాలు లేకుండా భక్తిశ్రద్ధలతో బతుకమ్మను పూజించి టీ కోలాట ఆడుకొని గౌరమ్మను బతుకమ్మ ఘాట్ లో నిమజ్జనం చేశారు.

## ఎనిమిదవ రోజు శ్రీ సరస్వతీ దేవిగా దర్శనం ఇచ్చిన అమ్మవారు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఎనమిదవ రోజు అమ్మవారు శ్రీ సరస్వతీ దేవిగా దర్శనం ఇచ్చారు.ఆలయ దర్మకర్తలు ఏనుగు సుగంధిని- సురేందర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేద పండితులు అంఖిత్ శర్మ భక్తులకు విద్యార్థులకు ప్రత్యేక పూజ జరిపించారు.నోటు పుస్తకాలు పలకలు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో దేవాలయ భక్తులు లోడి శంకర్ రోహిణి దంపతులు, మనోహర్ లాల్,ఎద్దు మత్యగిరి, కోల లక్ష్మయ్య పాల్గొన్నారు. అమ్మవారి సేవను యువజన సంఘం సభ్యులు గట్టు విశాల్, సూర్య,మహేశ్,బండారి సాయి, కృష్ణ,లోడి ప్రదీప్,ధనరాజ్ ,పవన్, లోడి సాయి కుమార్,సాయి చరణ్,లోడి వినోద్,లోడి మణికంఠ,ఎల్మనేటి మత్యగిరి, పాశం మణికంఠ,శిగ పంజాల వివేక్ ,వివేక్ రాజ్ ,బీసు నరేశ్, బూడిద శివ ,సాయిరాం ,నాతి పవన్ ,కోరె దుర్గా ప్రసాద్ ,ఉగ్గె ప్రమోద్ ,కోరె ప్రసాద్, పొన్నగాని నితీన్ ,కోరె హరీశ్ ,గట్టు విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లసింగరం కొత్తపేట కాలనీ లో దివిస్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ప్రారంభం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 29:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు తాళ్లసింగరం కొత్తపేట కాలనీలో దివిస్ వారి సహకారంతో(అంచనా వ్యయం రూ. 536000/- లతో)ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను ప్రారంభించిన చౌటుప్పల్ మున్సిపల్ కమీషనర్ గుత్తా వెంకట్ రాంరెడ్డి మరియు దివిస్ జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్ .ఈ కార్యక్రమంలో పాల్గొన్న చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్ ,గుత్తా శ్రీధర్ రెడ్డి, మారుపాక నర్సింహ గౌడ్, కొసనమ రాంరెడ్డి ,బొంగు మల్లేష్ ,మందారి మార్క్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తోర్పునూరి శ్రీకాంత్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ కృష్ణ ,మారుపాక సత్తాయ్య, మారుపాక స్వామి,మారుపాక జంగయ్య, కొండాపురం గణేష్, దొనకొండ నర్సింహ, బండమీద వెంకటేష్,నల్ల గణేష్,కోతి శ్రీనివాస్ రెడ్డి,రామస్వామి,పోలేపల్లి ముత్తయ్య,బత్తుల అంజయ్య, సంకబుడ్డి ఐలయ్య,మారుపక గణేష్,పెద్దగొని నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందచేత





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 29:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సోమవారం రోజున రేషన్ డీలర్ల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎలుగల రాజయ్య ఆధ్వర్యంలో భారీ ర్యాలీ,నిరసన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రేషన్ డీలర్ల సంఘం ప్రధాన కార్యదర్శి కందుల శంకర్ పాల్గొన్నారు.ముందుగా భువనగిరి పట్టణ కేంద్రంలో జిల్లా అధ్యక్షుడితో సహచర రేషన్ డీలర్లతో కలసి మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహనికి పూలమాల సమర్పించి అక్కడి నుండి కలెక్టర్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టి అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ ఎం హనుమంతరావుకి సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర జిల్లా నాయకులు మాట్లాడుతూ మాకు రావలసిన 6 నెలల బకాయి కమిషన్ వెంటనే విడుదల చేయాలని,అలాగే ఐఎంజీ పాయింట్ గోదాంలో తూకంతో కూడిన బియ్యాన్ని వేయాలని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా వారి మేనిఫెస్టోలో పెట్టిన రూ. 5000 ల గౌరవ వేతనం మరియు ప్రతీ క్వింటాల్ కు 300 రూ.ల కమిషన్ వెంటనే ప్రభుత్వం ప్రకటించాలని,అలాగే ప్రతినెల డీలర్ అమ్మిన దానికి ఐదవ తేదీ లోపల కమిషన్ గతంలో మాదిరిగా ఒకే సారి వేయాలని, స్టేట్ - సెంట్రల్ అని లేకుండా ప్రభుత్వమే చొరవ తీసుకోవాలని, ఎందుకంటే మేము రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో పనిచేస్తున్నందున ఇట్టి విషయంలో ప్రభుత్వమే చొరవ తీసుకోవాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోదా శ్రీరాములు పాల్గొని సంఘీభావం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మన్నె యాదగిరి,జిల్లా ఉపాధ్యక్షులు సూర్వీ వెంకటేష్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యలగూడెం వెంకటేష్,జిల్లా కోశాధికారి ఉమా దర్శన్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు గుజ్జ అశోక్,సీత సత్యనారాయణ,రాపోలు సరస్వతి- అశోక్,గీసుకొండ సంజీవయ్య,నర్సిరెడ్డి,మోత్కూరు ఐఎంజీ పాయింట్ అధ్యక్షులు సైదులు,అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులతో జిల్లా రేషన్ డీలర్లు,మహిళా రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## సరస్వతీ దేవి రూపంలో దర్శనం ఇచ్చిన అమ్మవారు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో దేవి నవరాత్రుల సందర్భంగా బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి సరస్వతి దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇస్తున్న అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సామ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతి దేవి రూపంలో మనకి దర్శనం ఇస్తున్న దుర్గమ్మ తల్లి కరుణ కటాక్షం పల్లెర్ల గ్రామ ప్రజలపై ఉండాలని గ్రామ ప్రజలందరూ ఆయూ ఆరోగ్యాలతో క్షేమంగా ఉండాలని కోరుకున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో దుర్గామాత పూజారి సింహాచార్యులు, బిఆర్ఎస్ నాయకులు మేడి రవి, భవాని మాల ధారణ స్వాములు యాట మల్లేష్,జెన్నపాల నరేష్, దండు శశి,బోలుగుల రాకేష్, మంగ క్రాంతి,వంగపల్లి అరుణ్, మంగ సుశాంత్,మేడి రీతేష్,బన్నీ, దేవి శరన్నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో ఎఫ్‌టిటిహెచ్ ప్రమోషనల్ ర్యాలీ

### ● ప్రజల నుండి అద్భుతమైన స్పందన ● ముఖ్య అతిథులుగా ఏజీఎం గురువయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 29:** బిఎస్ఎన్ఎల్ యొక్క కొత్త ఎఫ్టిటిహెచ్ ప్లాన్‌లు - ?299 మరియు ?399 - ప్రచారంలో భాగంగా పట్టణంలో దాదాపు 3 కిలోమీటర్ల మేరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఎస్ఎన్ఎల్ ఎటిఎం గురువయ్య పాల్గొని పాదాచారులకు మరియు ప్రజలకు బిఎస్ఎన్ఎల్ కల్పించే ప్లాన్ల గురించి వివరించారు.టీవీ ఛానెల్‌లతో పాటు ప్రముఖ ఓటిటీ ప్లాట్‌ఫారమ్‌లను కూడా అందిస్తామని అన్నారు.ఈ ర్యాలీకి ప్రజల నుండి అద్భుతమైన స్పందన లభించిందని బిఎస్ఎన్ఎల్ యొక్క సరసమైన మరియు విలువలతో కూడిన బ్రాడ్‌బ్యాండ్ సేవలపై పెడుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్డిఈ మధుకర్ జేటీఓలు భీమా గుగులోతు ,సతీష్ కె ,రమేష్ గుగులోతు టెలికాం టెక్నీషియన్లు: గోపాల్, కిష్టయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పల్లలో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామం మధిర ఇప్పల్లలో బిఆరెస్ పార్టీ కార్యకర్త పంజాల యాదయ్య గౌడ్ అనారోగ్య కారణంగా మరణించారు.వారి కుటుంబానికి ఆత్మకూరు(ఎం)బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్,కూరెళ్ల గ్రామ తాజామాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య యాదవ్, కొరటికల్ గ్రామ తాజామాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ సహకారంతో 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రామ శాఖ ఆధ్వర్యంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నరుకుడు బిందెల సైదులు,మాజీ సర్పంచ్ పెండెం పురుషోత్తం,మోత్కూరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సోలిపురం లక్ష్మారెడ్డి,మండల కార్యదర్శి సోలిపురం రాంరెడ్డి,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు చిన్నం ఇస్తారి, సీనియర్ నాయకులు ఎరుకల రాములు గౌడ్,గౌడ సంఘం మాజీ అధ్యక్షులు బస్వ వీరస్వామి గౌడ్, కురుమ సంఘం అధ్యక్షులు చిన్నం యాదగిరి,వాకిటి సత్తిరెడ్డి, తాజామాజీ వార్డు సభ్యులు చుంచు చంద్రయ్య,నాగుల ఏడుకొండల రావు,సోలిపురం కృష్ణారెడ్డి,శ్రీరాముల కృష్ణ హరి, ఎలిమినేటి గోపాల్,జోగు స్వామి, నరకుడు బిందెల అంజయ్య, నాగుల స్వామి,జిల్లపల్లి నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి:కలెక్టర్ హనుమంతరావు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 29:**ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం హనుమంత రావు సంబంధిత అధికారుల ను ఆదేశించారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 31 అర్జీలను, జిల్లా కలెక్టర్,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థలు కలెక్టర్ భాస్కరరావులతో కలసి అర్జీలను స్వీకరించారు.అందులో రెవిన్యూ శాఖ 25, జిల్లాపంచాయతీ మున్సిపాలిటీ ,సర్వే ల్యాండ్, హౌసింగ్, వైద్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్క రించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, హౌసింగ్ పి.డి విజయసింగ్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**లింగరాజుపల్లి, తిమ్మాపూరం గ్రామాలతోపాటుగా మండలంలోని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సంబరాలు..**





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 29:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలంలింగరాజుపల్లి, తిమ్మాపూరం గ్రామాలతోపాటు మండలంలోని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ పండగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళాలు మాట్లాడుతూ పూలను పూజించే గొప్ప పండగ బతుకమ్మ పూలనే దైవంగా పూజించే గొప్ప సంస్కృతి సంప్రదాయం మనదని రంగు రంగుల పూలతో బతుకమ్మను అలంకరించి మహిళలు ఎంతో భక్తి శ్రద్దలతో పూలను పూజించే సంస్కృతి సంప్రదాయం మన స్వంతమని అన్నారు.మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో బతుకమ్మ వేడుకను ఘనంగా జరుపుకున్నారు.

## బిజెపిలో చేరిన ముర్షద్ (మురళి)పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య




**తొలి అక్షరం/చౌదరి గూడ, సెప్టెంబర్ 29:** చౌదరి గూడ మండలం ఏదిర గ్రామానికి చెందిన ముర్షద్ ( మురళి ) చౌదరి గూడ మండల అధ్యక్షులు ఎదిర రాజు ఆధ్వక్షతన బిజెపి పార్టీలో చేరడం జరిగింది. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గారు షాద్ నగర్ పట్టణంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు మనోహర్ రెడ్డి, కొత్తూరు మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, పసుపుల ప్రశాంత్, అనిల్ కుమార్ గౌడ్, రంగన్న గౌడ్, చెనగళ్ల కృష్ణయ్య, కొత్త రాంచంద్రయ్య, బీంరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారా ?... ఇదేనా ప్రజా పాలన అంటే ?

**యువ రైతుపై థర్డ్ డిగ్రీ దాడిని ఖండించిన గిరిజన నేత ఆకాష్ నాయక్**

**దాడి చేసిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలి.**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 29:** నల్గొండ జిల్లా దామరచర్ల మండలం కొత్తపేట తండాలో యువ రైతు దానవత్ సాయి సిద్దుపై జరిగిన థర్డ్ డిగ్రీ దాడిని గిరిజన యువ నేత ఆకాష్ నాయక్ తీవ్రంగా ఖండించారు. యూరియా కోసం ధర్నా చేసినందుకు యువరైతుపై దాడి చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజా పాలన పేరిట దౌర్జన్యం చేయడమేనా? సామాన్యుల సమస్యలను విని పరిష్కరించాల్సిన పోలీసులు, వారిపైనే దాడులకు దిగడం ఏమిటి? ఇదా ప్రజాస్వామ్యం? ఇదా ప్రజల రక్షణ? అని ఆకాష్ నాయక్ ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికీ తన హక్కుల కోసం నిలబడే, ప్రశ్నించే స్వేచ్ఛ ఉందని, ఆ హక్కును అణచివేసే ప్రయత్నాలను సహించబోమని ఆయన హెచ్చరించారు.ఒక జాతిని కించపరిచేలా పోలీసులకు ఏమైనా ప్రత్యేక చట్టాలు ఉన్నాయా...? ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ నా అంటే ఇదేనా..? సామాన్యులను రక్షించాల్సిన పోలీసులు దాడులకు పాల్పడితే, ప్రజలు భయంతో బతకాలా? ఈ దారుణ సంఘటన ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ. దాడికి పాల్పడిన పోలీసులపై తక్షణం కఠిన చర్యలు తీసుకోవాలి.నిష్పక్షపాత దర్యాప్తు జరిపి, బాధ్యులను చట్టపరంగా శిక్షించాలని ఆకాష్ నాయక్ డిమాండ్ చేశారు.ప్రజల గొంతుకను అణచివేసే ఏ చర్యనైనా తీవ్రంగా ఎదుర్కొంటామని,న్యాయం కోసం పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.వాడపల్లి పోలీసులపై, ఒక యువ గిరిజన రైతును థర్డ్ డిగ్రీ పద్ధతులతో హింసించినందుకు, వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవాలని మేము గట్టిగా డిమాండ్ చేస్తున్నాము.

# చిన్న కొర్పోల్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు







**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 29:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల మండల కేంద్రంలోని చిన్న కొర్పోల్ గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు భక్తి శ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఆడపడుచులతో కలిసి సద్దుల బతుకమ్మను అందంగా పేర్చారు. , “తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మన సమాజంలో ఐక్యత, ఆనందాన్ని పెంపొందించే పండుగ” ప్రతి ఇంటా పూల సువాసనలతో ఈ పండుగను ఆనందంగా జరుపుకోవడం జరిగింది.ఈ వేడుకలో స్థానిక మహిళలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని, బతుకమ్మ పాటలతో కార్యక్రమాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. చిన్న కొర్పోల్ గ్రామంలోని మహిళలు, యువత డిజే సప్పులతో ఘనంగా ఆడి,పాడడం జరిగింది. గ్రామ యువకులు, యువతులు,బతుకమ్మ పండుగను ఆనంద ఉత్సాహాలతో జరుపుకున్నారు. ఈ బతుకమ్మ పండుగలో పాల్గొన్న గ్రామ పెద్దలు, యువకులు,సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించడం జరిగింది.

# బీఎస్పీ నూతన జిల్లా అధ్యక్షుడిగా గంధమల్ల లింగ స్వామి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 29:**యాదాద్రి భువనగిరి జిల్లా బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పి)నూతన జిల్లా అధ్యక్షుడుగా గంధమల్ల లింగ స్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం ఉమ్మడి నల్గొండ జిల్లా బీఎస్పీ ,సెంట్రల్,రాష్ట్ర స్థాయి సమావేశం నకిరేకల్ శుభం గార్డెన్ నిర్వహించారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రమ్ ఇబ్రహీం ఈ సమావేశంలో ప్రకటించి జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలను అందజేశారు. 2019లో సామాన్య కార్యకర్తగా బీఎస్పీ పార్టీలో చేరి వార్డు సభ్యులుగా గెలిచి మండల, నియోజకవర్గ, జిల్లా ఉపాధ్యక్షుడు, ఇంఛార్జిగా పార్టీలో పదవులు నిర్వహించారు. వారు మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యలపై పోరాడుతూ పార్టీని బలోపేతం చూస్తానని అన్నారు. బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారం ధ్యేయంగా బీఎస్పీ పార్టీ పనిచేస్తుంది అని పేర్కొన్నారు.మోటకొండూరు మండలం నాంచారిపేట గ్రామవాసి ఇతనిది.నా ఎన్నికకు సహకరించినా పార్టీ నాయకులు, కార్యకర్తలు నా శ్రేయోభిలాషులకు పేరుపేరు నా హృదయ పూర్వక ధన్యవాదాలు అని తెలిపారు.

# సద్గుణాలు పెంపొందాలంటే అమ్మవారిని పూజించాలి

**హిందు పర్వదినాల్లో అత్యంత పవిత్రమైన ఉత్సవాలే శరన్నవరాత్రి ఉత్సవాలు**

**దుర్గామాత మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేసిన అంజయ్య యాదవ్**





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 29:** మనిషిలో సద్గుణాలు పెంపొందాలన్నా, కర్మ విముక్తి కావాలన్నా, మానసిక శక్తిని పెంపొందించుకోవాలన్న దుర్గామాత అమ్మవారిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించాలని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ కోరారు. దసరాసర నవరాత్రి ఉత్సవాల పురస్కరించుకొని సోమవారం సాయంత్రం జిల్లేడు చౌదరిగూడ మండలం జిల్లేడు, చేగిరెడ్డి ఘనపూర్ దుర్గామాత మండపాల వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. తొమ్మిది రోజులపాటు అమ్మవారిని వివిధ రూపాల్లో కొలుస్తూ పూజలు చేయడం మన సంప్రదాయమని, హిందూ పర్వదినాలలో అత్యంత పవిత్రమైన, భక్తి శ్రద్ధలతో కూడిన ఉత్సవాలు శరన్నవరాత్రి ఉత్సవాలు అని పేర్కొన్నారు. దసరా పర్వదినం అమ్మవారికి చేసే పూజా తంతువు అధర్మంపై ధర్మం గెలుపును సూచిస్తుందని అభిప్రాయపడ్డారు. అమ్మవారి కార్యక్రమంలో దయ , కృపతో రైతులు సంతోషంగా ఉండాలని, సకలజనులు ప్రశాంతమైన వాతావరణంలో జీవనం సాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ములుగు కలెక్ట్‌ను కలిసిన నూతన జాయింట్ కలెక్టర్ వంశీ

**తొలి అక్షరం, ములుగు: సెప్టెంబర్ 29:** డిప్యూటీ కలెక్టర్‌గా నియమితులైన కొత్తపల్లి కుశీల్ వంశీ సోమవారం ఉదయం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కు జాయినింగ్ రిపోర్ట్ సమర్పించారు. విధుల్లో చేరిన కొత్తపల్లి కుశీల్ వంశీని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అభినందిస్తూ, ప్రజలకు సేవలందించే క్రమంలో సమర్ధవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.తల్లి, తండ్రి బంధు మిత్రులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర కేడర్‌లో డిప్యూటీ కలెక్టర్‌గా నియామకం పొందడం అభినందనీయమని అన్నారు. విధుల నిర్వహణలో ప్రజల మన్ననలు పొందాలని బాధ్యతలను సమర్థవంతంగా నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా కోచింగ్ తీసుకున్న వివరాలను అడిగి తెసులుకున్నారు. ఉద్యోగ సాధనలో ప్రోత్సాహించిన తల్లితండ్రులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.




## పకృతిని ఆరాధించే పండగ సద్దుల బతుకమ్మ: తండ మంజుల నర్సింహా గౌడ్





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో తండ మంజుల నర్సింహా గౌడ్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ పండగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తండ మంజుల నర్సింహా గౌడ్ మాట్లాడుతూ పకృతిని ఆరాధిస్తూ పూలను దైవంగా పూజించే గొప్ప పండగ బతుకమ్మ అని ప్రపంచ వ్యాప్తంగా పూలతో దేవుళ్ళను పూజిస్తారు కానీ పూలనే దైవంగా పూజించే గొప్ప సంస్కృతి సంప్రదాయం మనదని మనందరికీ బతుకునిస్తున్న పకృతికి కృతజ్ఞతలు తెలియజేసే అర్థం బతుకమ్మలో ఉందని తీరొక్క పూలతో రంగు రంగుల పూలతో బతుకమ్మను అలంకరించి మహిళలు ఎంతో భక్తి శ్రద్దలతో పూలను పూజించే సంస్కృతి సంప్రదాయం మన స్వంతమని అన్నారు.మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో బతుకమ్మ వేడుకను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, అఖిల అఖిలపక్షా నాయకులు యువత పాల్గొన్నారు.

## బోగారం గ్రామంలో ఘనంగా సద్దుల బతుకమ్మ







**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 29:**రామన్నపేట మండలం బోగారం గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ అంతటి పద్మ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ నిర్వహించడం జరిగినదిఅనంతరం గ్రామ తాజా మాజీ సర్పంచ్అంతటి పద్మ రమేష్ గౌడ్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ఆడపడుచుల పండగ అని ఈరోజు ప్రపంచవ్యాప్తంగా బతుకమ్మ పండుగకు ప్రాధాన్యం వచ్చింది అంటే అది తెలంగాణ రాష్ట్ర పండుగ గొప్పతనమని గ్రామ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఆర్థికంగా ఉండాలని సంతోషంగా ఈ దసరా పండుగను జరుపుకోవాలని ఆ గౌరమ్మ తల్లిని భగవంతుని ప్రార్థించినారు మాజీ వైస్ ఎంపీపీ బద్దుల. ఉమా రమేష్ మాజీ ఎంపిటిసి . గోగు పద్మ సత్తయ్యచెరుకు యాదమ్మ కోనూరు జయమ్మ గోగు బాలమ్మ కడారి వేణమ్మ సంబరాలలో సంబరాలలో బతుకమ్మ పాల్గొనడం జరిగింది

## ఎన్నారం గ్రామంలో ఎనిమిదవ రోజు మహా సరస్వతి దేవిగా పూజలు అందుకున్న అమ్మవారు

**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 29:**రామన్నపేట మండలం ఎన్నారం గ్రామంలో శ్రీ దుర్గా భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొండూరు శంకర్ సారధ్యంలో అమ్మవారు ఎనిమిదవ రోజు మహా సరస్వతి దేవిగా అమ్మవారు పూజలు అందుకున్నారు ఈ పూజా కార్యక్రమంలో మన్నె బోయిన మహేష్ దంపతులు కమిటీ సభ్యులు సురేష్ నరేష్ పరమేష్ శేఖర్ అంబిక వైష్ణవి వసంత శ్రీనివాస్ యోగానంద శివ మల్లేష్ మల్లేష్ గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు




## ఘనంగా సద్దుల బతుకమ్మ పండగ





**తొలి అక్షరం/నెక్కొండ మండలం సెప్టెంబర్ 29:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కేంద్రంలో జరుగుతున్న బతుకమ్మ ఉత్సవాలను వీక్షిస్తున్న నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, రావుల తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 29:**సద్దుల బతుకమ్మ సందర్భంగా సిరిపురం గ్రామంలో అంబేద్కర్ నగర్ (కమిటి హాల్) దగ్గర నగర ప్రజలు పాల్గొని బతుకమ్మ వేడుకలు చాలా సంతోషంగా గణంగా నిర్వహించడం జరిగింది

## అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ ఉత్సవాలు

**• శివమారుతీ గీతా అయ్యప్ప మందిరం, వినాయక గంజ్ లో బతుకమ్మ సంబరాలు • బతకమ్మ ఆడి ఉత్సాహపరిచిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్**







**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 29:** శివ మారుతీ గీత అయ్యప్ప మందిరం, వినాయక గంజ్ లో ఏర్పాటుచేసిన సద్దుల బతుకమ్మ ఉత్సవాలకు సోమవారం సాయంత్రం షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. షాద్ నగర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వినాయక గంజ్ లో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మహిళలతో కలిసి బతకమ్మ ఆడి వారి ని ఉత్సాహపరిచారు. అంతకుముందు మున్సిపల్ కమిషనర్ సునీత ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ను పూలబొకేతో సత్కరించి బతుకమ్మ సంబరాలకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ మాట్లాడుతూబతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయానికి అత్యను ప్రతిబింబించే గొప్ప పండుగ అని, సద్దుల బతుకమ్మ రోజు ప్రతి ఇంట్లో ఆడపడుచులు తీరొక్క పూలతో బతుకమ్మను అలంకరించి బతుకమ్మ పాటలు పాడుతూ, ఆడిపాడుతూ సంబరాలు చేసుకోవడం మన సంప్రదాయాన్ని ఐక్యతను మరింత బలపరుస్తుందని అన్నారు. ఈ పండుగ సమాజంలో సఖ్యత, సౌభ్రాతృత్వం పెంపొందించడమే కాకుండా, ప్రకృతితో మన అనుబంధాన్ని గుర్తు చేస్తుందని తెలిపారు.ప్రజలందరికీ ఈ సద్దుల బతుకమ్మ శాంతి, సౌఖ్యం, ఐశ్వర్యం, ఆనందం తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అనంతరం శ్రీ శివ మారుతి గీత అయ్యప్ప మందిరంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ ఉత్సవాలలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబార్ అలీ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అగ్గనూరు బస్వం, మహమ్మద్ ఇబ్రహీం, మాజీ కౌన్సిలర్లు అగ్గనూర్ విశాల,విజయ శ్రీ,సరిత,సర్వర్ పాషా, ఎస్సై సుశీల, వర్ల గౌడ్, బాల గంగాధర్ తిలక్ ,మన్నే రవి ముదిరాజ్,యాదగిరి యాదవ్ జ్,ముబారక్ అలీ ఖాన్, ఖదీర్, వాను, జగదీష్, శేఖర్, శేఖర్ గుప్తా, శేఖరప్ప,మహేందర్ షఫీద్దిన్,దిలీప్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మాన్ని కాపాడే శక్తి స్వరూపిణిగా దుర్గమాతని కొలుస్తాం: ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

**మొగిలిగిద్ద,రాంనగర్‌లో శివాజీ చౌక్‌లలో దుర్గమాత పూజా కార్యక్రమం**





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 29:** ధర్మాన్ని,నైతిక క్రమాన్ని కాపాడే శక్తిగా,భగవంతుని శక్తి స్వరూపిణిగా దుర్గమాతని కొలుస్తామని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.షాద్ నగర్ లోని రామ్ నగర్,శివాజీ చౌక్,మొగిలిగిద్ద దుర్గ మాత మండపాలలో శరన్నవరాత్రులలో భాగంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాలలో పాల్గొనారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ నందీశ్వర్,శ్రీనివాస్ గౌడ్,బీఆర్ఎస్ నాయకులు రఘునాథ్ యాదవ్,మొగిలిగిద్ద మాజీ సర్పంచ్ అనుమారి వెంకటయ్య,యువ నాయకులు అనుమరి రాజు,గుట్ట రాజు,ప్రకాష్ చారి అమృత్ సాగర్,కందివనం శివ రమేష్ రమేష్,కటిక సంగేమ్ నర్సింగ్,హన్మంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పంజాబ్ ఉప ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**చాకలి దాని గుట్ట తండాలో జెండావిష్కరణ**

**గిరిజనులతో కలిసి సంప్రదాయ నృత్యం చేసిన ఉపముఖ్యమంత్రి సుఖ్జిందర్ సింగ్ రంధావా**

**కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు**





**తొలి అక్షరం/నందిగామ, సెప్టెంబర్ 29:** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలంలో పంజాబ్ మాజీ ఉప ముఖ్యమంత్రి, ప్రస్తుత రాజస్థాన్ ఏఐసీసీ ఇంచార్జ్ మరియు లోక్ సభ సభ్యులు సుఖ్జిందర్ సింగ్ రంధావాకు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్వాగతం పలికారు. స్థానిక శాసన సభ్యులు, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ తో కలిసి స్థానిక గిరిజనులు ఆయనతో సంప్రదాయ నృత్యం చేశారు. అంతకన్నా ముందు చాకలి దాని గుట్ట తండాలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున హాజరయ్యారు.

# యువత వ్యాపారంతో ఆర్థిక అవకాశాలు మెరుగు పరుచుకోవాలి: ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

**షాద్ నగర్‌లో జెకె టైర్ స్టోర్ ప్రారంభోత్సవం**

**ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్**

**పట్టణ మాజీ కౌన్సిలర్లు,బీఆర్ఎస్ నాయకులు**





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 29:** యువత ఆర్థికంగా ఎదగాలంటే వ్యాపారం ఒకటే సరైన మార్గమని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.షాద్నగర్ పట్టణంలోని జడ్చెర్ల రోడ్డులో చంద్రకాంత్ ఏర్పాటు చేసిన జెకె టైర్ స్టోర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హజరై,పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ లతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు నంధీశ్వర్,కానుగు అనంతయ్య,బీఎస్ సుధీర్,ప్రేమలత యుగంధర్,అల్లోనిపల్లి శ్రీనివాస్ గౌడ్,బిఆర్ఎస్ నాయకులు రఘునాథ్ యాదవ్,యువనాయకులు జయంత్ రెడ్డి,రమేష్ గౌడ్,దినేసాగర్, శివ చారి, నడికుడ సంతోష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ హనుమంతరావుకు సన్మానం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 29:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడపర్తి గ్రామంలోని ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్ను కలెక్టర్ హనుమంతరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను తనిఖీ చేశారు. షేక్ షన్ను భర్త జహంగీర్ ఇంటిని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ షానూర్ కలెక్టర్ను శాలువాతో సత్కరించారు

# గ్రూప్ 1 డి.ఎస్.పి ఉద్యోగం సాధించిన మౌనికను అభినందించిన ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్

**కష్టపడితే ఫలితం వస్తుందనడానికి నిదర్శనం అని కితాబు**

**తెలంగాణ పోలీస్ యొక్క కీర్తి ప్రతిష్టలు పెంచేలా నడుచుకోవాలని ఆకాంక్ష**






**తొలి అక్షరం, ములుగు : సెప్టెంబర్ 29:** ములుగు జిల్లా కేంద్రం లోని పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ లో ములుగు జిల్లాలోని మల్లంపల్లి మండలానికి చెందిన గ్రూప్ వన్ డిఎస్పి ఉద్యోగాన్ని సాధించిన మౌనిక గారిని, వారి తల్లిదండ్రులను జిల్లా పోలీసు అధికారుల సమక్షంలో ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి ఐపిఎస్ గారు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ మొదటగా కష్టపడి ఉద్యోగం సాధించిన మౌనిక గారిని అభినందించారు. అదేవిధంగా ఎల్లవేళలా తనకు వెన్నుదన్నుగా ఉండి తనను ప్రోత్సహించిన తన తల్లిదండ్రులను అభినందించారు. ఏ విధంగా అయితే ఉద్యోగం కోసం కష్టపడ్డారో ఉద్యోగంలో కూడా అదే విధంగా కష్టపడి విజయం సాధించాలని, తమ తల్లిదండ్రుల ఆశలు సాధించాలని ఆకాంక్షించారు. తెలంగాణ పోలీస్ కుటుంబం లోకి తనను సాధరంగా ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. కష్టపడి చదివితే ఎంతటి ఉద్యోగమైనా సాధించి తీరుతారని, ప్రపంచమంతటికి పరిచయమవుతారని, కన్న తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తెచ్చి పెడతారని, దానికి ఉదాహరణ మౌనిక గారు అని అన్నారు. ఉద్యోగం రాకముందు మనం ఒక లక్ష్యం పెట్టుకొని ఏ విధంగా అయితే ఉంటామో, ఏ విధంగా ఆలోచిస్తామో ఉద్యోగం వచ్చాక కూడా ఏ లక్ష్యం కోసం అయితే కష్టపడ్డామో ఆ లక్ష్యం సాధించేంతవరకు అదేవిధంగా కృషి చేయాలని అన్నారు. ఎల్లప్పుడూ ఫిర్యాదుదారులకు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. తెలంగాణ పోలీస్ దేశంలోనే ఉత్తమ పోలీసు వ్యవస్థగా పేరొందిందని, అందులో మీరు భాగమవుతున్నారని, పోలీస్ వ్యవస్థ కీర్తి ప్రతిష్టలు పెంపొందించేలా నడుచుకోవాలని ఆకాంక్షించారు.ఈ అభినందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ గారు, డిసిఆర్బి డిఎస్పి కిషోర్ కుమార్ గారు, ములుగు డి.ఎస్.పి రవీందర్ గారు, ఇనస్పెక్టర్ లు, ఆర్ ఐ లు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, మౌనిక గారి కుటుంబ సభ్యులు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# దుర్గుణాలను పారద్రోలి సద్గుణాలను ప్రసాదించేది అమ్మవారు

**పతంజలి యోగా సెంటర్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు**

**సరస్వతీ దేవి అమ్మవారుగా దివ్య దర్శనం**

**సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**మహిళా మణులతో బతుకమ్మ ఆట ఆడి అందరినీ ఉత్సాహపరిచిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 29:** అమ్మలగన్నా అమ్మ ఆది పరాశక్తి జగన్మాత మనుషులలోని దుర్గుణాలను పారద్రోలి సద్గుణాలను ప్రసాదించే అందరి కల్పవల్లి అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పతంజలి యోగ సెంటర్లో నిర్వహింపబడుతున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈరోజు సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు దర్శనమిస్తున్న సాయం సంధ్యా వేళ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొని సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పురోహితుల తీర్థప్రసాదాలతో పాటు ఆశీర్వచనాలు అందుకున్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు అమ్మవారి కండువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అఖిలాండకోటి బ్రహ్మాండనాయకి అయిన అమ్మవారు అందరి కోరికలు ఈడేర్చి నెరవేర్చే అందరి కల్పవల్లి నియమ నిష్ఠలతో శ్రద్ధాసక్తులతో పూజిస్తే కోరిన వరాలను ఇస్తుందని, శక్తికి ప్రతీక అయిన అమ్మవారు తన అమూల్యమైన శక్తితో మనిషిలోని దుర్ఘుణాలను పారద్రోలి సద్గుణాలను ప్రసాదిస్తుందని, మనిషి లోపల సద్గుణాలు ఉన్నప్పుడే ఉన్నత వంతుడు అవుతాడని, అమ్మవారి దయవలన అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. **బతుకమ్మ ఆడి అందరిలో ఉత్సాహం నింపిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్** తీరొక్క పూలతో గౌరమ్మ దేవికి మొక్కులు సమర్పించి పూలను పేర్చి అమ్మవారిని ఆరాధించే పూల పండుగ మన బతుకమ్మ పండుగ అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పతంజలి యోగ సెంటర్లో బతుకమ్మ పండుగ సంబరాలలో పాల్గొని మహిళా మణులు అందరితో కలిసి బతుకమ్మ ఆడి అందరిని ఉత్సాహపరచగా, ఎమ్మెల్యే బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొని తమతోపాటే బతుకమ్మ ఆడినందుకు కాలనీ మహిళలందరూ హర్షతిరేకంతో తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొని అడుగులు వేయగానే బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, సీనియర్ నాయకులు అగ్గనూరి బస్వం, మైనార్టీ నాయకులు మొహమ్మద్ ఇబ్రహీం, సర్వర్ పాషా, ముబారక్ అలీ ఖాన్, బాలగంగాధర్ తిలక్ లతోపాటు దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో కాలనీ మహిళలు, అమ్మవారి భక్త మహాశయులు పాల్గొన్నారు.



# ఇందిరా మహిళా శక్తి బజారులో కొనసాగుతున్న సరస్ మేళా





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 29:** ఇందిరా మహిళా శక్తి బజారులో కొనసాగుతున్న సరస్ మేళాలో ప్రసంగించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి దానసరి అనసూయ సీతక్కతో పాల్గొన్న రాష్ట్ర మహిళ కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి. మహిళా స్వయం సహాయక బృందాలచే నిర్వహించ బడుతున్న స్టాళ్లు చాలా బాగున్నాయి.గ్రామీణ ప్రాంతాల స్ఫూర్తి, మార్కెటింగ్ ఇన్నోవేషన్కు సరస్ ఫెయిర్ అర్థం పడుతుంది. 20కి పైగా రాష్ట్రాల నుంచి వచ్చిన 150 కి పైగా స్టాల్స్ తమ ప్రత్యేకతను చాటుకుంటున్నాయి. తెలంగాణలోని నకాషీ బొమ్మల నుంచి ఒడిస్సా పట చిత్రాల వరకు అన్నీ ఇక్కడ లభిస్తున్నాయి.సరస్ ఫెయిర్ ను చక్కగా ఆర్గనైజ్ చేస్తున్నారు. ఈశాన్య రాష్ట్రాల స్టాళ్లు చాలా బాగున్నాయి. ఇందిరా మహిళా శక్తి నిదానం ద్వారా 65 లక్షల మంది మహిళలు సంఘటితం అవుతున్నారు.మహిళా స్వయం సహాయక బృందాల ఉద్యమం తెలంగాణలో సాగుతుంది. ఉద్యమంలా మహిళా సాధికారత ముందుకు సాగటం సంతోషంగా ఉంది.నేను గతంలో పోచంపల్లిని సందర్శించాను.అక్కడ లభించేవి కేవలం చీరలు దుస్తులే కాదు అక్కడ లభించేది తెలంగాణ చరిత్ర సంస్కృతి.

# రాజ్ గోపాల్ రెడ్డి నివాసంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు29:** హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నివాసంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రపంచంలోనే తెలంగాణకే ప్రత్యేకమైన పూల పండగ బతుకమ్మను తీరొక్క పూలతో పేర్చి ఆటపాటలతో సందడి చేశారు.పూల మధ్యలో గౌరమ్మను పేర్చి ఆఅమ్మను పూజిస్తూ తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడేలా బతుకమ్మ పాటలతో ఆడి పాడారు. పేద ధనిక చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా కలిసిమెలిసి అందరం జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అని, ప్రకృతినే తల్లిగా ప్రకృతినే దైవంగా భావిస్తూ ఎక్కడా లేని విదంగా తొమ్మిది రోజులు పూలను పూజించే ప్రత్యేకమైన సాంప్రదాయం తెలంగాణకే సొంతం అన్నారు లక్ష్మీ రాజ్ గోపాల్ రెడ్డి.ఈ బతుకమ్మ వేడుకల్లో రాజగోపాల్ రెడ్డి సతీమణి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి తో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక

- తొర్రూర్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ
- ముఖ్య అతిథిగా పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) సెప్టెంబర్ 29:** బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక అని పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి అన్నారు.తొర్రూర్ పట్టణ కేంద్రంలోని సోమవారం పెద్ద చెరువు వద్ద సద్దుల బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి పాడి పండుగలో భాగమయ్యారు.ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.ఈ పండుగ మన సంప్రదాయాలు, సంస్కృతి, సాంఘిక ఐక్యతను ప్రతిబింబిస్తుందని అన్నారు. బతుకమ్మలో ఉపయోగించే పూలకు ఉన్న ఔషధ గుణాలు ప్రకృతి పట్ల మన అనుబంధాన్ని గుర్తుచేస్తాయని తెలిపారు.పల్లెల్లో, పట్టణాల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం తెలంగాణ ప్రత్యేకత అని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యం, ఐశ్వర్యం, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించిన ఎమ్మెల్యే, పాలకుర్తి నియోజకవర్గ ప్రజలందరికీ మరియు రాష్ట్ర ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు, పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మీ గుండెను జాగ్రత్తగా చూసుకోండి

**- గుండె వైద్యనిపుణులు డాక్టర్.రామక శ్రీనివాస్ (ఎండీ, డీఎం)**




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు) సెప్టెంబర్29:** మన శరీరంలోని అత్యంత కీలకమైన అవయవాలలో గుండె ఒకటి.రక్తప్రసరణ వ్యవస్థకు గుండె ఆధారం. గుండె ఆరోగ్యంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉండగలం.**గుండె నిర్మాణం,దాని పనితీరు గురించి తెలుసుకుందాం:** గుండెలో 4 అరలు మరియు 4 కవాటాలు ఉంటాయి.గుండె కండరానికి అవసరమైన రక్తాన్ని కరోనరీ రక్తనాళాల వ్యవస్థ ద్వారా సరఫరా అవుతుంది. ఈ కరోనరీ రక్తనాళాలు గుండె ఉపరితలంపై ఉంటాయి. **గుండె జబ్బుల లక్షణాలు ఏంటి?** గుండె ఆరోగ్యం సరిగా లేకపోతే కొన్ని ముఖ్య లక్షణాలు కనిపిస్తాయి.వీటిని ఎప్పుడూ నిర్లక్ష్యం చేయకూడదు. ఛాతినొప్పి, ఆయాసము, స్పృహ కోల్పోవడం (ఫైటింగ్), అతిగా అలసట చెందడం, గుండెదడ, కాళ్లవాపు లేక శరీరం వాపు మీరు లేదా మీ కుటుంబ సభ్యులలో ఎవరికైనా పైన పేర్కొన్న లక్షణాలు ఉంటే, ఆలస్యం చేయకుండా ప్రాథమిక గుండె పరీక్ష చేయించుకోవడం చాలా ముఖ్యం. **గుండె జబ్బులకు కారణాలు** గుండె జబ్బులను ప్రేరేపించే అనేక ప్రధాన కారణాలు ఉన్నాయి. మధుమేహవ్యాధి (డయాబెటిస్), అధిక రక్తపోటు (హై బీపీ), పొగాకు వాడుట (స్మోకింగ్/టొబాకో), వంశపారంపర్యంగా గుండెజబ్బు రావడం, రక్తంలో చెడు కొలెస్ట్రాల్ శాతం పెరుగుట, వ్యాయామలేమి (లాక్ ఆఫ్ ఎక్సర్సైజ్) అంతేకాకుండా, మానసిక ఒత్తిడి కూడా గుండెజబ్బుకు ఒక కారణంగా మారవచ్చు. పుట్టుకతో వచ్చే గుండెజబ్బులు కూడా ఉంటాయి.పిండదశలో గుండె నిర్మాణంలో లోపాలు ఉంటే ఇవి సంభవిస్తాయి. పసిపిల్లలలో తరచుగా శ్వాసకోశ వ్యాధులతో బాధపడటం, పాలు త్రాగడానికి కష్టపడటం వంటివి దీని లక్షణాలు. **గుండె నిర్ధారణ పరీక్షలు:** గుండె జబ్బులను నిర్ధారించడానికి శాస్త్ర ప్రకారం ఒక క్రమపద్ధతిలో వివిధ పరీక్షలు చేస్తారు. **పరీక్ష పేరు ఉపయోగం ఇసీజీ** గుండెలోని విద్యుత్ ప్రసరణ, విద్యుత్ వ్యవస్థ గురించి తెలుసుకోవచ్చు. **ఈకో కార్డియోగ్రఫీ** గుండె నిర్మాణము, గుండెలో రక్తము ప్రవహించు మార్గమును మరియు దిశను తెలుసుకోవచ్చు. **ట్రెడ్మిల్ పరీక్ష** ఛాతినొప్పి గుండెకు సంబంధించినదా కాదా అని నిర్ధారించవచ్చు. కరోనరీ రక్తనాళాల వ్యాధి నిర్ధారణలో ఇది ఉపయోగ పడుతుంది.**కరోనరీ ఆంజియోగ్రఫి** గుండెకు రక్తం సరఫరా చేసే కరోనరీ రక్తనాళ వ్యవస్థను పరీక్షించడానికి.**గుండె జబ్బుల నివారణ:** గుండె జబ్బుల నివారణలో మన జీవనశైలి మార్పులు కీలక పాత్ర పోషిస్తాయి. సరైన నివారణా పద్ధతులు పాటించడం వలన కరోనరీ ఆర్టరీ వ్యాధి ప్రాబల్యాన్ని తగ్గించవచ్చని శాస్త్రీయంగా రుజువైంది. మధుమేహం, **రక్తపోటు నియంత్రణ:** అధిక రక్తపోటు, మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవాలి. **కొలెస్ట్రాల్ నియంత్రణ:** కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకోవడం చాలా ముఖ్యం. **వ్యాయామం:** ప్రతి రోజు 30-45 నిమిషాలు చొప్పున, వారానికి 5 రోజులు వ్యాయామం చేయడం వలన గుండె జబ్బు వచ్చే అవకాశం తగ్గుతుంది. వ్యాయామం మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది మరియు రక్తపోటును తగ్గిస్తుంది. **పొగాకును పూర్తిగా మానివేయండి:** పొగాకు వాడకాన్ని ఆపివేయడం అత్యంత ముఖ్యమైన నివారణా పద్ధతి. పొగాకు మానేయడం వలన ఒక సంవత్సరంలోనే గుండెపోటు వచ్చే అవకాశం సగానికి తగ్గుతుంది. బహిరంగ ధూమపానాన్ని కూడా నిషేధించడం సమాజానికి మేలు చేస్తుంది. మితమైన ఆహార నియమాలు పాటించడం గుండె జబ్బు నివారణలో మరొక ముఖ్యాంశం. ఈ అవగాహన కార్యక్రమం 'శ్రీనివాస హార్ట్ ఫౌండేషన్' ద్వారా ప్రజారోగ్య అవగాహనలో భాగంగా ప్రచురించ బడింది. మీ గుండె ఆరోగ్యాన్ని సంరక్షించుకోండి, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించండి.

# ఎన్నికల నిబంధనలను తప్పకుండా పాటించాలి






**రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్**


**తొలి అక్షరం/ఖమ్మం, సెప్టెంబర్ 29 :** ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను తూ.చ. తప్పకుండా పాటించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్ లతో సోమవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఎంపిటిసి, జెడ్పిటిసి, గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. రెండు విడతలలో స్థానిక సంస్థలను, 3 విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే ప్రాంతాలలో అమలులోకి రావడం జరుగుతుందని అన్నారు. ఎం.సి.సి. నిబంధనల ప్రకారం తీసుకోవాల్సిన చర్యలను చేపట్టే రిపోర్ట్ అందించాలని అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసేలా, ఎంసిసి నిబంధనలకు విరుద్ధంగా అర్బన్ ప్రాంతాలలో, సోషల్ మీడియా ద్వారా ఉల్లంఘనలు చేస్తే వారిపై ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... ఖమ్మం జిల్లాలో స్థానిక సంస్థలు రెండు విడతలలో, గ్రామ పంచాయతీ 3 విడుతలలో ఎన్నికలు జరగనున్నాయని కలెక్టర్ తెలిపారు. 183 గ్రామాలకు మొదటి దశలో, 196 గ్రామాలకు రెండవ దశలో, 192 గ్రామాలకు మూడో దశలో ఎన్నికలు జరుగుతాయని అన్నారు. 10 మండలాల చొప్పున రెండు దశలలో జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు జరుగుతాయని అన్నారు. ఎంసిసి నియమ నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టామని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశామని, సిబ్బందికి ఎన్నికల విధుల నిర్వహణ పట్ల శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులతో మాట్లాడుతూ... ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఎంసిసి నిబంధనల పక్కాగా అమలు కావాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు పూర్తిగా తొలగించాలని అన్నారు. ప్రతి మండలం పరిధిలో ఎఫ్.ఎస్.టి/ ఎస్.ఎస్.టి. టీములను ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు సందర్శించి అవసరమైన వసతులు ఉన్నాయో లేదో రిపోర్ట్ అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రోజూ రిపోర్ట్ లు సకాలంలో అందేలా మండల స్థాయిలో పటిష్ట వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో 6 డి.ఆర్.సి. లు ఏర్పాటు చేయాలని, ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన తర్వాత నామినేషన్, ఉప సంహరణ, స్క్రుటిని, గుర్తుల కేటాయింపు సరిగ్గా జరిగేలా ఎంపీడీవో మండలంలో బాధ్యతలు స్వీకరించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో నిబంధనలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ రోజు చేయాల్సిన విధులను సంపూర్ణంగా తెలుసుకోవాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా ఒక్క రీ-పోల్ జరగడానికి వీలు లేదని అన్నారు. ఎన్నికల శిక్షణా కార్యక్రమాలకు హాజరుకాని సిబ్బందికి వెంటనే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ మండల అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సీసీ కెమెరాలు ఎక్కడ అందుబాటులో ఉన్నాయి పరిశీలించాలని, కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నుంచి చెక్ చేసే విధంగా వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల సమయంలో వచ్చే ఫిర్యాదులను పరిశీలించేందుకు ప్రత్యేకంగా వ్యవస్థ మండల స్థాయిలో ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇకనుంచి ఎటువంటి సమావేశాలు నిర్వహించాలన్న తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, జిల్లా నోడల్ అధికారులు, ఎంపిడివో లు, ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గేమింగ్ యాప్స్‌పై సినీప్రముఖులను విచారించనున్న ఈడీ

ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈడీ దూకుడు ప్రదర్శిస్తోంది. కురాకో దేశంలో నమోదైన వివాదాస్పద ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ వన్ ఎక్స్‌బెట్ ప్రమోషన్లకు సంబంధించి, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పలు కోట్ల రూపాయల విలువైన ఆస్తులను అటాచ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నది. పీఎంఎల్ఏ చట్టం కింద ఈ చర్యలు చేపట్టబోతున్నట్టు సమాచారం.ఈ కేసులో బాలీవుడ్ సెలబ్రిటీలు, మాజీ క్రికెటర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు , పలువురు ప్రముఖుల పేర్లు ఈడీ రాడార్‌లో ఉన్నాయని తెలుస్తోంది. ప్రమోషన్ల ద్వారా వచ్చిన భారీ మొత్తాన్ని చాలామంది విలాసవంతమైన ఆస్తుల కొనుగోలు కోసం వాడుకున్నారని ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. ఈడీ, వాటిని క్రిమినల్ ఇన్‌కమ్‌గా పరిగణిస్తూ, ఆస్తులపై తాత్కాలికంగా అటాచ్‌మెంట్ ఉత్తర్వులు జారీ చేసే దిశగా పకడ్బందీగా పని చేస్తోంది. ఈడీ దర్యాప్తులో బయటపడిన వివరాల ప్రకారం, ఈ సెలబ్రిటీలకు భారతదేశంతో పాటు యూఏఈ వంటి విదేశాల్లో కూడ స్థిరాస్తులు ఉన్నట్లు గుర్తించారు. ప్రస్తుతం ఈ ఆస్తులపై పూర్తి నివేదిక సిద్ధం చేస్తూ, వాటిని తాత్కాలికంగా అటాచ్ చేయడానికి అవసరమైన ఆమోదం కోసం అథారిటీకి ఆర్డర్ పంపించనున్నట్టు సమాచారం. ఆమోదం లభించిన తర్వాత ప్రత్యేక కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేసి, కోర్టు అనుమతి పొందిన తర్వాత ఆస్తులను శాశ్వతంగా జప్తు చేసే అవకాశముంది. ఈడీ ప్రశ్నించిన సెలబ్రిటీల జాబితాలో పలువురు ప్రముఖులు ఉన్నారు. వీరిలో మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, సురేష్ రైనా, రాబిన్ ఊతప్ప, శిఖర్ ధావన్, నటుడు సోను సూద్,బెంగాలీ నటుడు అంకుష్ హజ్రా,తృణమూల్ కాంగ్రెస్ మాజీ ఎంపీ మిమి చక్రవర్తి,అలాగే ఉర్వశి రౌతేలా ఉన్నారు. అయితే భారత ప్రభుత్వం ఇటీవల ఆన్‌లైన్ గేమింగ్‌ను నిషేధిస్తూ కొత్త చట్టాన్ని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. కానీ, నిషేధానికి ముందు దాదాపు 22 కోట్ల మంది భారతీయులు ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లకు కనెక్ట్ అయ్యారని అంచనా. వీరిలో సగం మంది యాక్టివ్ యూజర్లు కావడం ఆశ్చర్యకరం.ఇప్పటికే విచారణలు ప్రారంభించడంతో పాటు ఆస్తుల జప్తు ప్రక్రియ కూడా ప్రారంభమైన నేపథ్యంలో, పలువురు సెలబ్రిటీలు తీవ్ర ఒత్తిడిలో ఉన్నారని సమాచారం.

# రాజాసాబ్ ట్రైలర్ టాక్..

## తాత మాయాజాలంలో ప్రభాస్ అల్లరి!




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మొన్నటివరకు చేసిన సినిమాలు ఒక లెక్క ఇప్పుడు రాబోయే సినిమా మరొక లెక్క అనేలా తన లైనప్ ను సెట్ చేసుకుంటున్నాడు. ఇక మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ది రాజాసాబ్ హారర్ కామెడీ డ్రామాగా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా ట్రైలర్ పై ముందునుంచి అంచనాలు గట్టిగానే పెంచారు. ఇక రిలీజ్ అవ్వగానే సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. రొమాంటిక్ కామెడీతో పాటు హారర్ టచ్ కూడా కలిపి చూపించడం ఈ ట్రైలర్ ను స్పెషల్‌గా నిలిపింది. ప్రభాస్ లుక్, స్టైల్, డైలాగ్ డెలివరీ కాస్త కొత్తగానే ఉన్నాయి. డార్లింగ్ ను కామెడీ యాంగిల్ లో చూసి చాలా కాలమైంది. ఇక ప్రభాస్ సరసన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ లాంటి హీరోయిన్స్ అందరూ స్క్రీన్ లో ఫ్రెష్ వైబ్ ఇచ్చారు. ఇక మహల్ కు సంబంధించిన రహస్యాలు దెయ్యం తాత గెటప్ లో సంజయ్ దత్ భయపెట్టనున్నట్లు తెలుస్తోంది. హారర్ కామెడీలో మంచి పట్టున్న మారుతి ఆ రూట్లో స్ట్రాంగ్ ఎంటర్టైన్మెంట్ ప్లాన్ చేసినట్లుగా అర్థమవుతుంది. ఇక ముగ్గురు భామల మధ్య రొమాంటిక్ డోస్ తో పాటు పలు మాస్ అప్పీల్స్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఎమోషనల్ గా బామ్మ సెంటిమెంటును కూడా జత చేసినట్లు అర్థమవుతుంది. సినిమాలో ప్రధానంగా గ్రాఫిక్స్ బాగా ఇన్నట్లు హైలెట్ చేశారు. పొగ నుంచి వచ్చే దెయ్యాలు, వికృత రూపం, మొసలి అలాగే పెద్ద బల్లులు ఇలా గట్టిగానే విజువల్స్ ను చూపించనున్నట్లు అర్థమవుతుంది. ఇక ఈ గ్రాఫిక్స్ పై ఆడియెన్స్ రెస్పాన్స్ ఎలా ఉంటుందో చూడాలి. చివరలో తలకిందులుగా మహల్ లో రాజాసాబ్ గెటప్ లో ప్రభాస్ రోల్ డిఫరెంట్ గా ఉంది. ఆ క్యారెక్టర్ కూడా ఫోకస్ అయ్యేలా ఉంది. ప్రత్యేకంగా సాంగ్స్, హారర్ ఎలిమెంట్స్ మిక్స్ కావడంతో ట్రైలర్ ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్యాకేజీలా కనిపిస్తోంది. మొత్తానికి ది రాజాసాబ్ ట్రైలర్ ప్రభాస్ కెరీర్ లో కొత్తగా ప్రయత్నించిన ఎంటర్‌టైన్‌మెంట్ జానర్ ను చూపించింది. కామెడీ, రొమాన్స్, హారర్ అన్నీ కలిపిన ఈ సినిమా ట్రైలర్ పై ఆడియెన్స్ రెస్పాన్స్ ఎలా ఉంటుందో చూడాలి. సినిమాను 2026 జనవరి 9న రిలీజ్ చేయనున్నట్లు ట్రైలర్ తో అఫీషియల్ గా మరో క్లారిటీ ఇచ్చేశారు. ఆ టైమ్ లో కంటెంట్ కాస్త క్లిక్కయినా కలెక్షన్స్ కు తిరుగుండదు. మరి మారుతి మ్యాజిక్ ఎంతవరకు క్లిక్కవుతుందో చూడాలి.



## నేచురల్స్ లుక్స్‌లో డింపుల్‌హాయతి

అందం అభినయం ఉన్నా కూడా చాలా మంది హీరోయిన్స్ అదృష్టం కలిసి రాక రేస్ లో వెనకపడుతున్నారు. సినిమా అవకాశాలు అందుకుంటున్నా కూడా సరైన హిట్స్ లేక స్టార్ డమ్ తెచ్చుకోలేకపోతున్నారు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నప్పటికీ అంతగా గుర్తింపు తెచ్చుకోలేక పోతున్నారు. వారిలో డింపుల్ హయాతి ఒకరు. అందం అభినయం ఉన్న ఈ గ్లామర్ బ్యూటీ తన వయ్యారంతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. ఇక తెలుగు, తమిళ్, హిందీ భాషల్లోనూ సినిమాలు చేసింది. కానీ అంతగా సక్సెస్ అందుకోలేకపోయింది. హీరోయిన్ గానే కాదు.. గెస్ట్ రోల్స్ చేసింది. అలాగే స్పెషల్ సాంగ్ కూడా చేసింది.. అయినా స్టార్ డమ్ అందుకోలేకపోయింది. డింపుల్ హయాతి 2017లో 'గల్ఫ్' సినిమాతో సినీరంగంలోకి వచ్చింది. ఆతర్వాత 2019లో యురేక సినిమాలో నటించింది. అయినా కూడా గుర్తింపు రాలేదు. అదే సమయంలో వరుణ్ తేజ్ నటించిన 'గద్దలకొండ గణేష్' సినిమాలో 'జర్ర జర్ర ' పాటలో నటించింది. ఈ పాటలో హాట్ లుక్ లో మెరిసి ఆకట్టుకుంది. ఆతర్వాత రవితేజ నటించిన ఖిలాడీ సినిమాలో మరోసారి తన గ్లామర్ తో ఆకట్టుకుంది. చివరిగా రామబాణం అనే సినిమాలో కనిపించింది. కానీ ఈ సినిమా కూడా హిట్ అవ్వలేదు. ఇక ఇప్పుడు యంగ్ హీరో శర్వానంద్ తో కలిసి నటిస్తుంది డింపుల్. బోగి అనే టైటిల్ తో తెరకెక్కుతున్న సినిమాలో డింపుల్ హీరోయిన్ గా ఎంపికైంది. ఇటీవలే ఈ సినిమా నుంచి గ్లింప్స్ విడుదల చేశారు. ఈ సినిమా పై డింపుల్ ఆశలు పెట్టుకుంది. ఈ సినిమాతో ఈ ముద్దుగుమ్మ మంచి విజయాన్ని అందుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. మరి ఈ చిన్నదానికి హిట్ అందుతుందేమో చూడాలి. సోషల్ మీడియాలో ఈ చిన్నది షేర్ చేసే ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.


## క్యూట్ ఫొటోలు షేర్ చేసిన రీతూ వర్మ

తెలుగమ్మాయి రీతూ వర్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ ప్రారంభించిన ఈ భామ ఇప్పుడు హీరోయిన్‌గా మారిన సినిమాలు చేస్తోంది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ వరుసగా సినిమాలు చేస్తూ ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు. కెరీర్ బిగినింగ్ లో పలు షార్ట్ ఫిలిమ్స్ లోనూ నటించింది ఈ భామ. ఆతర్వాత సినిమాల్లోకి వచ్చింది. ఎన్టీఆర్ హీరోగా నటించిన బాద్షా సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్ గా హీరోయిన్ చెల్లి పాత్రలో మెరిసింది. ఆ తర్వాత కొంత గ్యాప్ ఇచ్చింది. ఇక హీరోయిన్ గా మారి తొలి సినిమాతోనే ఆకట్టుకుంది. 2013లో ప్రేమ ఇష్క్ కాదల్ అనే సినిమాలో హీరోయిన్ గా చేసింది రీతూ వర్మ. ఈ సినిమా ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోకపోయినా.. ఈ చిన్నది తన నటనతో మెప్పించింది. ఆతర్వాత నా రాకుమారుడు, ఎవడే సుబ్రహ్మణ్యం సినిమాల్లో హీరోయిన్ గా చేసి ఆకట్టుకుంది. ఇక 2016లో వచ్చిన పెళ్ళిచూపులు సినిమా ఈ బ్యూటీకి మంచి క్రేజ్ తెచ్చిపెట్టింది. ఆతర్వాత వరుసగా అవకాశాలు అందుకుంది. నిన్నిలా నిన్నిలా, టక్ జగదీష్, ఒకే ఒక జీవితం, కణం, ఆకాశం, మార్క్ ఆంటోని సినిమాలు చేసింది. ఈ భామ నటనకు ప్రాధాన్యత ఉన్న సినిమాల ఎంచుకుంటూ రాణిస్తుంది. ఇటీవలే శ్రీవిష్ణుతో స్వాగ్ , సందీప్ కిషన్ తో మజాకా సినిమాలు చేసింది. ఈ రెండు సినిమా అంతగా ఆకట్టుకోకపోయినా యావరేజ్ గా మిగిలాయి. ఇప్పుడు ఈ చిన్నది ఓ వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందు రానుంది. దేవిక అండ్ డానీ అనే టైటిల్ తో ఈ వెబ్ సిరీస్ రానుంది. ఈ క్రమంలోనే రీతూ వర్మ కొన్ని క్రేజీ ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకుంది. ఈ ఫోటోలు నెటిజన్స్ ను కట్టిపడేస్తున్నాయి.



## ఓజీ' కలెక్షన్ల సునామీ.. నాలుగు రోజుల్లోనే రూ. 252 కోట్లు!

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన 'ఓజీ' చిత్రం బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తోంది. ఈ నెల 25న విడుదలైన ఈ సినిమా, కేవలం నాలుగు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 252 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి సరికొత్త రికార్డులను నెలకొల్పింది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ సోషల్ మీడియా వేదికగా ఓ ప్రత్యేక పోస్టర్‌తో అధికారికంగా ప్రకటించింది.ఈ చిత్రానికి తొలిరోజే అద్భుతమైన స్పందన లభించింది. విడుదలైన మొదటి రోజే ఏకంగా రూ. 154 కోట్లకు పైగా వసూళ్లు సాధించడం విశేషం. ఈ భారీ ఓపెనింగ్‌తో, మొదటి రోజు అత్యధిక వసూళ్లు సాధించిన టాప్-10 భారతీయ చిత్రాల జాబితాలో 'ఓజీ' చోటు దక్కించుకుంది. నాలుగు రోజుల్లోనే రూ. 200 కోట్ల క్లబ్‌లో చేరి పవన్ కల్యాణ్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచింది.సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామాలో పవన్ కల్యాణ్ 'ఓజాస్ గంభీర' అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించారు. ఆయన స్టైలిష్ లుక్స్, పవర్‌ఫుల్ డైలాగ్స్, తమన్ అందించిన నేపథ్య సంగీతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. చాలాకాలంగా అభిమానులు ఆశిస్తున్న అసలైన యాక్షన్ సినిమా ఇదేనంటూ ప్రశంసలు కురుస్తున్నాయి.



## తండ్రి అడుగుజాడల్లో అజిత్ కుమారుడు

తన విజయాల వెనుక భార్య షాలిని హస్తం ఎంతో ఉందని చెబుతూ ప్రముఖ తమిళ నటుడు అజిత్ కుమార్ తాజా ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. రీసెంట్‌గా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాలను ఎలా బ్యాలెన్స్ చేస్తున్నారన్న విషయంపై స్పందించారు. భార్య షాలిని సహకారం లేకపోతే తాను ఇంతదూరం రావడం సాధ్యపడేదికాదని అజిత్ స్పష్టంగా పేర్కొన్నారు. "మేము 2002లో పెళ్లి చేసుకున్నాం. అప్పటినుంచి ఆమె నాకు బలంగా నిలిచింది. నేను రేసింగ్‌కు తిరిగి వచ్చినప్పుడు కూడా ఆమె నాతోపాటే వచ్చేది. ఇంటి విషయాలు, పిల్లల సంరక్షణ, నా పనులపై దృష్టి అన్నింటినీ సమర్థంగా నిర్వహించేది అని ఆయన అన్నారు. పిల్లలు పుట్టిన తర్వాత షాలిని ఎక్కువగా ఇంటికే పరిమితమైపోయినా, మోటార్ స్పోర్ట్స్ పట్ల ఆసక్తిని మాత్రం కొనసాగిస్తోందని తెలిపారు. తన కుమారుడు గో-కార్టింగ్ ప్రారంభించిన విషయాన్ని వెల్లడించిన అజిత్, "అతను రేసింగ్‌ను కొనసాగిస్తాడో లేదో అతడే నిర్ణయించాలి.

